# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 13, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## సిఎంపిఎఫ్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం




16లో.. రామగుండం రీజనల్ కమిషనర్ శ్రీ హరి

2లో..





# బర్డ్ ఫ్లూతో భయం భయం

- ఆందోళనలో పౌల్ట్రీ యజమానులు
- బైలర్ కోళ్లలో ప్రమాదాలు ఎక్కువ
- ఎర్ధండి ఇబ్రహీంపట్నంలో కోళ్లు మృత్యువాత
- శాంపుల్ సేకరించిన పశువైద్యాధికారులు
- లక్షణాలు ఉన్నాయా లేదా నిర్ధారించని అధికారులు
- బర్డ్ ఫ్లూ వ్యాధిపై సలహాలు సూచనలు తెలపాలని కోళ్ల ఫారాల నిర్వాహకులు వేడుకోలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కోళ్లలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి కొన్ని రాష్ట్రాల్లో కోళ్లు మృత్యువాత పడగా మరికొన్ని రాష్ట్రాలలో పంజా విసురుతుండటంతో పౌల్ట్రీ పా రాల నిర్వాహకులు భయాందోళనకు గురవుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల ,కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాక జైచర్ల జిల్లాలో కోళ్ల ఫారాలు సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ కోరుట్ల మెట్పల్లి ప్రాంతాలలో కోళ్ల ఫారాలు ఎక్కువగా ఎక్కువగా ఉన్నాయి. కాగా ఇబ్రహీంపట్నం , అర్ధండి మల్లాపూర్, కథలాపూర్ మండలాలలో ఐదు రోజుల క్రితం పౌల్ట్రీ పారాలలో కోళ్లు మృత్యువాత పడగా పశువైద్యాధికారులు షాంపుల్ సేకరించి పరిశోధనకు పంపినట్లు పౌల్ట్రీ ఫారాల నిర్వహాలు పేర్కొంటున్నారు.

## జలాశయంలో నీరు.. సాగు భూములకు అందని తీరు



2లో..

**కొనరావుపేట, ప్రభాతవార్త :** మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయటానికి గత ప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల జలాశయం నిర్మాణం చేపట్టింది. దీనిలోకి మధ్య మానేరు ద్వారా గోదావరి జలాలను తరలించి తద్వారా సాగు భూములకు నీరందించాలన్నది లక్ష్యంగా అయితే కాలువల నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో చెరువులు, కుంటలు నింపే పరిస్థితి లేదు. జిల్లాలో కొనరావుపేట మండలం మల్కపేటలో సుమారు రూ.వెయ్యి కోట్ల వ్యయంతో కాళేశ్వరం ఎత్తిపోతల జలాశయం అసంపూర్తిగా నిర్మాణం చేపట్టారు. ఏడాదిన్నర క్రింత రెండు పంపు మోటార్ల ట్రయల్ రన్ నిర్వహించి మధ్య మానేరు నుంచి గోదావరి జలాలను మల్కపేట జలాశయంలోకి నింపారు. జలాశయం సామర్థ్యం 3జిఎంసిలకు గాను 1 టిఎంసి మేర నిల్వ చేశారు. ప్రస్తుతం నీరు తగ్గింది.



## ముగ్గురు అమ్మల ఆశీస్సుల కోసం.. తరలివెళ్తున్న భక్తజనం..

2లో..

**జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల ప్రజలు మేడారం సమ్మక్క, సారలమ్మ, పైడిద్ద రాజు, గోవింద రాజు, శ్రీ లక్ష్మిదేవి అమ్మవార్ల ఆశీస్సుల కోసం సుదూర ప్రాంతాల నుండి అమ్మల దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించి, ఆశీస్సులు తీసుకునేందుకు అష్టకష్టాలకు ఓర్చుకుని వస్తుంటారు. రెండేళ్లకోసారి వచ్చే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఈ యేడు (మండమెలిగే పండుగే మినీ సమ్మక్క-సారలమ్మ జాతర) ఈ రోజు బుధవారం 12వ తేది నుండి నాలుగు రోజుల పాటు జరిగే ఈ మినీ జాతర కోసం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మ గద్దెలను అక్కడ కోయ పూజరులు సంసిద్ధం చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మినీ జాతర కోసం నాలుగు కోట్ల రూపాయల నిధులు కేటాయించడం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేడారం జాతరకు 200 ఆర్టిసీ బస్సులు నడపడంతో...

# బర్డ్ ఫ్లూ తో భయం భయం

మొదటి పేజి తరువాయి..



**ఒక్క జగిత్యాల జిల్లాలోనే లక్షల కోళ్లు**

బ్రాయిలర్, లేయర్ కోళ్ల ఫారాల్లో దాదాపు 22 లక్షల వరకు కోళ్లు ఉంటాయి. ఇందులో లేయర్ (గుడ్లు పెట్టేవి) 14.50 లక్షలు, బ్రాయిలర్ (మాం సానికి వినియోగించేవి) 7.50 లక్షల వరకు ఉన్నాయి. పౌల్ట్రీ యజమానులు కోళ్లకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నా.. బర్డ్ ఫ్లూ శరవే గంగా వ్యాప్తి చెందుతుండడంతో రైతులు, నిర్వాహకులు ఆందో ళనకు గురవుతున్నారు. మరోవైపు కోళ్లు చనిపోతే పశు వైద్య అధికారులకు తెలుపాల్సి ఉంటుంది. ఇప్పటికే కోళ్లఫారాల్లో చనిపో యిన కోళ్ల నమూనాలు సేకరించి పోస్టుమార్టం చేసేందుకు సిద్ధమవుతున్నారు. కట్టుదిట్టం వ్యాధి విస్తరిస్తున్న నేపథ్యంలో ఆయా రా రాష్ట్రా లచి కోళ్లను రాష్ట్రంలోకి తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు. నిజామాబాద్, మహారాష్ట్ర రాష్ట్రంలో అక్కడక్కడ బర్డ్ ఫ్లూ వైరస్ సోకినట్లు వార్తలు వస్తున్న క్రమంలో సరిహద్దు ప్రాంతాల్లోని పౌల్ట్రీ యజమానులను అప్రమత్తం చేశారు. ఫారాలలోకి కొత్త వ్యక్తులు ప్రవేశించకుండా.. ఇక్కడ పనిచేసే వారు ఇతర ఫారాల్లోకి వెళ్లకుండా చూస్తున్నారు. ఫారాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు తీసు కోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లు పశుసంవర్ధక శా ఖఅధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దెబ్బతీస్తున్న బర్డ్ ఫ్లూ వైరస్ కోళ్ల వ్యాపారాన్ని బర్డ్ ఫ్లూ ఇన్ఫ్లూయంజా) వైరస్ ప్రతిసారీ దెబ్బతీస్తోంది. ఈ వైరస్ ఎక్కువగా కోళ్లు, బాతులు, పక్షులకు వస్తుంది. కొన్నిసార్లు మనషు లకూ సోకే అవకాశం ఉంది. దీంతో జిల్లా యం త్రాంగం ముందుగానే అప్రమత్తమవుతోంది. వైరస్ వచ్చిన కోళ్లు సరిగా పెరగవు. గుడ్ల ఉత్పత్తి తగ్గుతుంది. మొదట ఐ వ్యాధి కోళ్లలో పారుడు వ్యాధి అంటువ్యాధి సూక్ష్మాతి సూక్ష్మ జీవులు కోళ్లలోకి ప్రవేశించి వైరస్ మాంసం ముద్దులను రక్తం గడ్డకట్టి వ్యాధి రోగనిరోధక శక్తి తగ్గిస్తుంటాయి, బర్డ్ ఫుల్ వ్యాధి కోడికి సోకిన రెండు రోజులలో నే మృతి చెందుతుంది. అంతేకాకుండా ఇ వ్యాధి తో కోళ్లు . ఊపిరి సరిగ్గా పీల్చుకోలేవు. ఒక్క కోడికి సోకిదంటే ఫారంలోని అన్ని కోళ్లకూ సోకుతుంది. వైరస్ తీవ్రమైతే గంటల వ్యవధిలోనే కోళ్లన్నీ చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఆందోళనలో కోళ్లఫారాల



యజమానులు... రూ.కోట్లు వెచ్చించి ఫారాలు నిర్మించిన యజమా నులు బర్డ్ ఫ్లూ వ్యాధితో ఆందోళనకు గురవుతున్నారు. చాల రాష్ట్రాలు గుడ్లు, కోళ్లను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయకుండా చెకోపోస్టులు ఏర్పాటు చేశా యి. కోళ్ల ఫారాల నిర్వాహకులు.. కొత్త బ్యాచ్లు వేసేవారు ఆలోచనలో పడ్డారు. బడుగులు వ్యాధి ఎక్కడ సంక్రమిస్తుందో ఎక్కడ నష్టపోతామో నెలవారి బ్యాంకు ఈఎంఐలు ఎల కట్టాలో ఆందోళన గురవుతున్నారు కోరుట్ల మెట్పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ ప్రాంతాలలో కోళ్ల ఫారాలలో కోళ్లు మృతి చెందడంతో బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు ఏమైనా ఉన్నాయా అంటూ కోళ్ల ఫారాల నిర్వాహకులు ఆందోళన గురవుతున్నారు . షాంపూల్స్ సేకరించిన పశువైద్యాధికారులు బర్డ్ ఫ్లూ లక్షణాలు ఉన్నాయా లేదా అనేది తెలిసే అవకాశం ఉంది. బర్డ్ ఫ్లూ లక్షణాలు వాటి నివారణ జాగ్రత్త తలపై సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు అందజేయాలని కొల్ల పారాల నిర్వాహకులు కోరుతున్నారు.

# ముగ్గురు అమ్మల ఆశీస్సుల కోసం.. తరలివెళ్తున్న భక్తజనం..

మొదటి పేజి తరువాయి..

జనం భక్తి శ్రద్ధలతో బుధవారం ఉదయం నుండే హుజురాబాద్ ప్రాంతంలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేట్ మినీ టాటా ఏసి మినీ వ్యానులో, చివరకు ఆటోలు సైతం అద్దెకు తీసుకుని మేడారం జాతరకు వెళ్లడం ఈ ప్రాంత ప్రజల భక్తిపరవశ్యాన్ని మరోసారి చాట్టుకున్నారు. మేడారంలో శ్రీ సమ్మక్క-శ్రీసారలమ్మ దేవతలతో పాటు కోయ పూజరులు ఎప్పటిలాగానే ముత్యాలమ్మ, శ్రీ మహాలక్ష్మి, పోతరాజు, బొడ్రాయి దేవతలకు మంగళవారం సాయంత్రం వరకే ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి ప్రధాన గట్టం ప్రారంభమై, శుక్రవారం వరకు వనదేవతలు గద్దెలకు చేరుతుండడంతో భక్తుల దర్శనాలు, మొక్కులు చెల్లించుకోవడాలు హోరెత్తనున్నాయి. కన్నెపల్లి నుండి సారలమ్మను శుక్రవారం రాత్రికి సమ్మక్క దేవతలను కోయ పూజరుల మంత్రోశ్చరణల మధ్య గద్దెకు చేర్చుతారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి పలు మంత్రులను, జిల్లా కలెక్టర్లను, జిల్లా పోలీస్ సూపరిండెంట్లను ఇప్పటికే నియామకం చేయడం జరిగింది. బుధవారం మాఘశుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని ఈ మేడారం జాతర భక్తులతో హోరెత్తనుంది. మేడారం జాతరకు కరీంనగర్, హన్మకొండ, వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ల నుండి బస్సులను నడుపుతున్నారు.

**వనదేవతల జాతరలో బలికి.. బర్డ్ఫ్లూ దెబ్బకు.. కోళ్ల కటకట..**

అసలే మాఘమాసం దేవత మూర్తుల ఉత్సవాలు, జాతరలు, బ్రాహ్మోత్సవాలు పవిత్ర పూజ కాలమాసమిది. అందులో గిరిజన దేవతలైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను దృష్టిలో పెట్టకుని 15రోజుల ముందు నుండి తెలంగాణ ప్రాంతంలోని గ్రామాలల్లో సమ్మక్క-సారలమ్మ దేవతలకు కోడి పుంజులతో, కొబ్బరికాయలతో, మేకపోతులతో దేవుళ్ల పూజలు చేస్తూ, బలిసు_ంటారు. ఇప్పటికే కోనసీమలో కొద్ది నెలల క్రితం వచ్చిన తుఫాన్ల తాకిడికి కొబ్బరి తోటలు వరుద నీటిలో కొట్టుకుపోగా, కొబ్బరి కాయల ధరలు ఇప్పటికే కొండెక్కి కూర్చున్నాయి. కొబ్బరికాయ ధర 50-80 రూపాయలు పలుకుతుంది. 200 రూపాయలకు కిలో కోడి దొరికే సమయానికి, అటు ఆంధ్ర ప్రాంతం గోదావరి జిల్లాలలో కోళ్లకు బర్డ్ఫ్లూ వ్యాధి సోకి లక్షలాది కోళ్లు చనిపోగా, ఖమ్మం జిల్లాలో వేలాది కోళ్లు బర్డ్ఫ్లూ బారినపడి మృత్యువాత పడుతుండడంతో వైద్యశాఖ ఉన్నతాధికారులు చికెన్ ముక్కకు దూరంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేయడంతో, చికెన్ సెంటర్లతో పాటు హోల్సేల్ కోళ్ల దుకాణం వద్ద అమ్మకాలు 60శాతానికిపైగా పడిపోయాయి. దీనితో సమ్మక్క-సారలమ్మ మేడారం జాతరతో పాటు గ్రామాలలో ఇండ్ల వద్ద దేవతలకు కొబ్బరికాయలు కొట్టాలన్న, కోళ్లను బలిఇవ్వాలన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారంగా మారిపోయింది. ఇక భక్తజనం సమ్మక్క-సారలమ్మ తల్లులను సంతృప్తి పర్చాలన్న వ్యయ ప్రయాసాలకు ఓర్చి కొబ్బరికాయలతో, కల్లుశాఖ, బెల్లపు శాఖలతో దేవత మూర్తులకు మొక్కులు చెల్లించుకున్నారు. ఎక్కడ చూసిన జనం మేడారం వైపుగా అడుగులు పడుతునా ్నయి.



# కమలాపూర్ రెవెన్యూ ఆఫీసర్లకు కలెక్టర్ ఆదేశం



**పద్మశాలి బిసి కాలనీలో సర్వే**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ బిసి కాలనీ పద్మశాలి కులస్తుల గోడు విన్న కలెక్టర్ ప్రావీణ్య కమలాపూర్ రెవెన్యూ ఆఫీసర్లకు ఆదేశం జారీ చేశారు. బిసి కాలనీ పద్మశాలి కులస్తులకు చెందిన ఇండ్ల జాగాల్లో కబ్జాలపై సీరియస్ గా ఉన్న ఆమె పూర్తి స్థాయి సర్వే చేసి నివేదిక పంపాలని ఆదేశించారు. దీంతో బుధవారం స్థానిక ఆర్ఐ సమ్మయ్యతో పాటు సిబ్బంది బిసి కాలనీలో కలియతిరిగి బాధిత కుటుంబాల నుండి వివరాలు తెలుసుకున్నారు. కబ్జాకు ఎన్ని ప్లాట్లు గురయ్యాయి, కబ్జా చేస్తున్న వారు ఎవరు అని బాధిత కుటుంబాల నుండి వివరాలు తెలుసుకొని పేర్లు నమోదు చేసుకున్న రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మార్గం బిక్షపతి, కుల సంఘం నాయకులు పత్తిపాక మురళి, గౌరీ దేవి లు పాల్గొన్నారు.

## జలాశయంలో నీరు...
# సాగు భూములకు అందని తీరు



మొదటి పేజి తరువాయి..

ఇటీవల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జలాశయంపై దృష్టి సారించారు. నీటి పారుదల ఉన్నతాధికారులతో కలిసి జలాశయాన్ని సందర్శించారు. మధ్య మానేరు నీటి లభ్యత ఆధారంగా ఇందులో నీటి తరలింపునకు చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, పంపు మోటార్ల గుత్తేదారులు 11.2టిఎంసిల నీటిని తరలించారు. దీంతో ప్రాజెక్టులో 1 టిఎంసి నీరు నిల్వ ఉంది. జలాశయం దిగువ, ఎగువ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగనున్నాయి. దీంతో బోరు బావులకు నీరు అంది పంటల సాగుకు అవకాశం ఏర్పడింది.

**నిర్మాణం కాలా...**

జలాశయం కుడి కాలువ సుమారు 12.03కిలోమీటర్లు ఉంది. వేములవాడ అర్బన్ మండలం మారుపాక వరకు ఉంది. అక్కడ వదిలేయడంతో 11 కిలోమీటర్లు పనులను రెండేళ్ల క్రితం పూర్తి చేశారు. మల్కపేట ఊర చెరువు శిఖం మాములు 40 ఎకరాల్లో కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. రైతులు కాలువ తవ్వకానికి అభ్యంతరం తెలపడంతో పనులు నిలిచిపోయాయి. నాగారం-పల్లిముక్త మధ్య ప్రధాన రోడ్డులో కాలువ ద్వారా నీటి సరఫరాకు వంతెన నిర్మించాల్సి ఉంది. ఎడుమ కాలువ సుమారు 7 కిలోమీటర్లు కాగా, భూసేకరణ పూర్తి స్థాయిలో చేపట్టలేదు. దీంతో కాలువ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. పల్లిముక్త, సుద్దాల, మల్కపేట గ్రామాల్లో పలు చోట్ల సిసి నిర్మించాల్సి ఉంది.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం...**

**వినోద్, డిఇ, మల్కాపేట రిజర్వాయర్**

మల్కపేట ఊర చెరువు శిఖం భూముల్లో కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. చెరువు శిఖం, ఎఫ్టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) భూములకు ప్రభుత్వం పరిహారం ఇవ్వరాదు. మల్కాపేట రైతుల సమస్యను ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరిస్తే సుమారు అరకిలోమీటరు మేర కాలువ తవ్వకం చేపడితే గొలుసు కట్టు కాలువల ద్వారా సుమారు 10 చెరువులను నింపటానికి అవకాశం ఉంటుంది.

# ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బుధవారం బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, అవుట్ పేషంట్ విభాగం, ల్యాబ్, డెలివరీ రూమ్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు 100 శాతం పురోగతి సాధించాలని స్టాఫ్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్స్ శశి కుమార్, హేమలత, ఫార్మసిస్ట్ రాజకుమార్, స్టాఫ్ నర్స్ మహేశ్వరి, కిరణ్ పాల్గొన్నారు.



# బుగ్గారంలో ఘనంగా ఎడ్ల కచ్చురాల పోటీలు

*ఫిబ్రవరి 12: బుగ్గారం ప్రభాతవార్త*



జగిత్యల జిల్లా మండలం కేంద్రం లో శ్రీ ముత్యాల పోచమ్మ నల్లా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలో దాదాపు 20 బండ్లు పాల్గొనగా మొదటి బహుమతిగా సీతారాంపూర్ గ్రామానికి చెందిన దబ్బేటి సాయి వెంకట్ , రెండవ బహుమతి మేడారం గ్రామానికి చెందిన మధుకర్, మూడవ బహుమతి వెనుగుమట్ల కు చెందిన ఎల్లల వినోద్ రెడ్డి గెలుపొందారు కాగా మొదటి బహుమతి 4గ్రాముల బంగారం, రెండవ బహుమతి 2గ్రాముల బంగారం, మూడవ బహుమతి 8తులాల వెండి కైవాసం చేసుకున్నారు బహుమతులను ఆలయ కమిటీ తరపున చైర్మన్ మసత్తి నర్సయ్య అందజేశారు. ప్రతి యేటా దావల్ల పౌర్ణమి తరవాత నిర్వహించే శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మల జాతర అంగరంగా వైభవంగా నిర్వహిస్తారు. జాతరకు ముందు రోజు ఎడ్లబండ్ల పోటీలు నిర్వహిస్తారు ఉపాధ్యక్షులు పరమల శ్రీనివాస్, కోశాధికారి కాశెట్టి రమేష్, ప్రచార కార్యదర్శి కొడిమ్యాల గంగాధర్, జాబు పోషన్న, పెద్దనవేణి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మట్టి మొరం తీయటకుధర్మారంలోతహశీల్దార్ అనుమతి తప్పనిసరి

*ధర్మారం ప్రభాతవార్త*



ధర్మారం మండలం ధర్మపురి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల ప్రకారం, ధర్మారం తహశీల్దార్ ధర్మారం మండలంలో అన్ని గ్రామాల,గృహ, అవసరాల కొరకు మొరం తీసుకొనుటకు అనుమతి ఇవ్వబడినది, ఇట్టి అనుమతి తహశీల్దార్ కార్యాలయం ఇవ్వబడును, కలెక్టర్ ఆదేశాల ప్రకారం మొరం .ట్రాక్టర్ కి 200, రూ రుసుము చెల్లించవలెను, ట్రాక్టర్ మరియు టిప్పర్ కు 800/ రూపాయల రుసుము తాసిల్దార్ కు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ తెలిపారు. మట్టి మొరం అవసరమైన వారు మండల తాసిల్దార్ కార్యాలయంలో మట్టి అవసరము, ట్రిప్పుల వివరాలు వాహన వివరాలు డ్రైవర్ లైసెన్స్ కాపీలను, దరఖాస్తు చేసుకొని ట్రాక్టర్కు 200 రూపాయల రుసుము, టిప్పర్ కు 800 రూపాయల రుసుము, చొప్పున రుసుము చెల్లించి, 24 గంటల అనుమతులు జారీ అవుతాయి.

# ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి

*గొల్లపల్లి ప్రభాతవార్త*



: ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుంటూ దేశ ప్రగతికి రథచక్రాలుగా మారాలని వారి అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి పాటుపడాలని మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గొల్లపల్లి మండలంలోని చందోలి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు మానసిక ఆరోగ్యము మరియు ప్రేరణ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ వీరలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రవణ్, మహిళా సాధికారత అధికారి స్వప్న, సఖి కేంద్రం వర్కర్ భాగ్యలక్ష్మి హాజరయ్యారు వారు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థిని విద్యార్థులు ఆకర్షణలకు లోనవుతున్నారని ముఖ్యంగా మొబైల్ ఫోన్ బ్రష్ ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులవుతున్నారని వాటి వల్ల లక్ష్యం చెడిపోతుందని అలాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. బాల్యవివాహాల రూపంలో బాలికల హక్కులకు భంగం కలిగిస్తున్నారని 21 సంవత్సరాల వచ్చేంతవరకు లేదా ఉద్యోగంలో స్థిరపడేంతవరకు వివాహం చేసుకోవద్దని సూచించారు. తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి కేంద్రం సేవలను మహిళలు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర భాజాపా నాయకుడు

*.ధర్మపురి ప్రభాతవార్త*



ధర్మపురి మండల కేంద్రానికి చెందిన నందగిరి గిరిధర్ తల్లి గత వారం రోజుల క్రితం మరణించగా,మండలంలోని తీగల ధర్మారం గ్రామానికి చెందిన కంకణాల రమణారెడ్డి కొద్ది రోజుల క్రితం మరణించడంతో మృతుల కుటుంబ సభ్యులను భాజాపా రాష్ట్ర నాయకుడు దామెర రాం సుధాకర్ రావు బుధవారం బిజెపి నాయకులతో కలిసి పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు.

# అంతరాయం లేని విద్యుత్ అందిస్తాం

*గొల్లపల్లి ప్రభాతవార్త :*

విద్యుత్ వినియోగదారులకు రానున్న వేసవి డిమాండ్ దృష్ట్యా విద్యుత్ అంతరాయం రాకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా చేస్తామని డి ఈ రాజిరెడ్డి అన్నారు. గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన 33 కె.వి లైన్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ అందిఇస్తామని అన్నారు. మల్లన్న పేట విద్యుత్ కేంద్రంలో మూడు కిలోమీటర్ల మేర 33 కెవి కొత్త లైన్ విలువ 27 లక్షల పైచిలుకుంటుందని ఇట్టి లైన్ వల్ల జగిత్యాల నుండి వచ్చే విద్యుత్తుకు ఏదైనా అంతరాయం జరిగినప్పుడు వెంటనే గుల్లకోట సబ్ స్టేషన్ నుండి వస్తున్న విద్యుత్ను అందించి అంతరాయం లేకుండా ఉంటుందని అన్నారు దీనివల్ల చుట్టుపక్కల రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి ఏ డి ఈ వరుణ్ కుమార్ ఏ ఈ రాకేష్ కుమార్



ఎస్ఎల్ఐ రమణ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# ధర్మారంలో సమ్మక్క సారక్క దేవతల జాతర ప్రారంభం


*ధర్మారంప్రభాతవార్త*

మండల ధర్మపురి ధర్మారం గ్రామంలో జరిగే సమ్మక సారలమ్మ మినీ జాతర బుధవారం ఫిబ్రవరి 12,13,14,15,వ ప్రారంభమై, మంగళవారం వరకు జరుగును, ఈ జాతరకు అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు సమ్మక్క సారలమ్మ దీవెనలు ఎల్లవేళలా ఉంటాయి,ధర్మారంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించుకోగలరు, ధర్మారం గ్రామ ప్రజల సహకారం తో వచ్చే సంవత్సరం సమ్మక్క సరక్కల జాతరను పోయిన జాతర కంటే మరింత డెవలప్మెంట్ చేసి ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు చెయ్యడం జరుగుతుంది సమ్మక్కసారలమ్మ వనజాతరకు ధర్మారం గ్రామ అన్ని కుల సంఘాలు అన్ని రకాల వ్యాపారస్తులు వివిధ హోదాలో ఉన్న వారి సహరంతో ఎంతో అభివృద్ధి జరుగుతుంది మరింత అభివృద్ధి చెయ్యడం కోసం మీ సహాయ సహకారాలు మరి ఎంతో అవసరం ఉంది ఇట్టి కార్యక్రమంలో ధర్మారం సమ్మక్క సారలమ్మ పూజారి రాజనర్స్ మరియు రాకేష్, దేవి జనార్దన్,మెడవేని తిరుపతి ఒరేంచిరంజీవి, దేవి లక్ష్మిరాజం, అర్దవెల్లి రామ్,మరియు ధర్మారం గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ మోటార్ ఎత్తుకెళ్లిన దొంగలు

*గొల్లపల్లి ప్రభాతవార్త : గొల్లపల్లి*



మండలంలో ని లక్ష్మీపూర్ లో ఎస్సీ కాలనీ వద్ద ఉన్న బావి కి ఉన్న గ్రామపంచాయతీకి చెందిన మోటార్ని దొంగలు ఎత్తుకెల్లినట్లు గ్రామపంచాయతీ సిబ్బంది గుర్తించారు ఇట్టి విషయమై పంచాయతీ కార్యదర్శి జీవన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్న భావికి మోటార్ బిగించి ఉండగా వారికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తుండడంతో అట్టి బావికి సంబంధించిన మోటార్ ని ఇన్ని రోజులుగా వినియోగించలేదు గత కొద్దిరోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచిపోవడం తో కాలనీ ప్రజలకు నీరు సరిపోకపోవడంతో అలాగే రానున్న వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు నేటి సరఫరా చేయాల్సిన ఉద్దేశంతో కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి బావి వద్దకు వెళ్లి మోటార్ స్టార్ట్ చేయడానికి ప్రయత్నించి చూడగా బావిలో మోటార్ లేకపోవడాన్ని గుర్తించారు మోటార్ ను స్టార్టర్ తో సహా దొంగలెత్తికెళ్ళినట్టు పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి గుర్తించి బావిలో ఉన్న 7.5 హెచ్పీ మోటార్ స్టార్టర్ తో సహా దొంగలెత్తు కెళ్ళారని గుర్తించారు. కార్యదర్శి జీవన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మోటార్ విలువ సుమారు 40 వేల వరకు ఉంటుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. గతంలో కూడా మోటార్ కి సంబంధించిన స్టార్టర్లు కూడా ఎత్తుకెళ్లినట్టు తెలిపారు. మోటార్లు, స్టార్టర్లు,కాపర్ వైర్లు ఎత్తుకెల్లిన దొంగలుగొల్లపల్లి మండలం లోని వెంగలాపూర్, బొంకూర్, చందోలి, దట్నూర్, తదితర గ్రామాలలో గతంలో రైతుల పొలాల వద్ద నుండి మోటార్ నుండి స్టార్టర్ వరకు ఉన్న కాపర్ వైర్లు దొంగలు ఎత్తుకెళ్లారు రైతులకు చెందిన మోటార్లను కూడా ఎత్తుకెళ్లినట్టు రైతులు తెలిపారు ఇప్పటివరకు దొంగలెవరన్నది గుర్తించలేదు. ఇప్పటికైనా దొంగలను గుర్తించి ఇక ముందు మోటార్లు, స్టార్టర్లు, కాపర్ వైర్లు దొంగతనం జరగకుండా పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు

# మడిపల్లెల్లో బోగస్ ఓట్లు తొలగించాలి.

కాల్వ(శ్రీరాంపూర్, ప్రభాతవార్త



మండలంలోని మడిపల్లి గ్రామంలో ఉన్న బోగసు ఓట్లు తొలగించాలని కోరుతూ ఆ గ్రామస్తులు బుధవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ వడికొప్పుల రాణి మోహన్ మాట్లాడుతూ మడిపల్లి గ్రామంలో నివాసం లేనివారి 30 మంది పేర్లు తప్పుగా ఓటరు నమోదు చేశారన్నారు. మా గ్రామంలో 20204 డిసెంబర్ వరకు ఆధార్ కార్డు సొంత ఇల్లు కూడా లేదని 131 బూత్ నెంబర్ 30 మంది భోగసు ఓటర్లను చేర్చారు అన్నారు. ఈ విషయంపై సంబంధిత ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి అక్రమంగా బోగస్ ఓటర్లు నమోదు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సూత్రాల శ్రీనివాస్, మహమ్మద్ ఫరీద్, పిట్టల శ్రీనివాస్, కల్లేపల్లి శ్రీనివాస్ ,గాజుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తికాల్వ

శ్రీరాంపూర్ ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాల్వ శ్రీరాంపూర్ ఓదెల సెక్టోరల్ ఆఫీసర్ తహసిల్దార్ జగదీశ్వరరావు తెలిపారు తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ లో 1538 మంది పట్టభద్రులు ఉండగా ఇరవై ఒక్క మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు కాల్వ శ్రీరాంపూర్ లో రెండు పోలింగ్ కేంద్రాలు ఓదెలలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు

## శివ పల్లి లో గడ్డివాము దగ్ధం

ప్రభాత వార్త ఎలిగేడు



ఎలిగేడు మండలంలోని శివ పల్లి గ్రామానికి చెందిన జక్కుల కొమురయ్య గడ్డివాము బుధవారం రోజున అంటుకొని దగ్ధం అయినట్టు బాధితుడు తెలిపాడు గడ్డివాము నిప్పు అంటుకోవడంతో దారి గుండా వెళ్తున్న వారు గమనించి నిప్పులు ఆర్పే ప్రయత్నం చేశారు మంటలు చెలరేగడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించక సిబ్బంది మంటలను ఆర్పేశారు గడ్డివాము పక్కన రెండు ఆవులు ఉండడంతో గాయాలైనట్టు తెలిపారు?నిప్పు ప్రమాదశాత్తు జరిగిందా ఎవరైనా అంటూ పెట్టారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

## ఆదాయం పెంచేందుకు దీర్ఘకాలిక ఆలోచనలు చేయడం లేదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ అయినప్పటికీ కార్పొరేషన్ ఆదాయం మాత్రం పెరగడం లేదని, వచ్చే పాలకవర్గాలు కూడా కార్పొరేషన్ ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలని దీర్ఘకాలిక ఆలోచనలు చేయడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐవైఎఫ్ రామగుండం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖని భాస్కరరావు భవన్లో బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నోటిఫైడ్ ఏరియా అనంతరం మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన రామగుండం అప్పటి పాలకవర్గం రామగుండం ప్రాంతంలో అసెస్మెంట్ ద్వారా వ్యాపార వాణిజ్య సముదాయాలను సరైన పద్ధతిలో కొలతలు తీసి మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం పన్నులు విధించడం ద్వారా మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడం జరిగిందని, ఇప్పుడు అలా చేయడం లేదని అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఇండస్ట్రీస్ వ్యాపార వాణిజ్య సముదాయాలను ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంకులను రీ అసెస్మెంట్ చేసి ఆదాయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కొన్ని కార్పొరేషన్ మున్సిపాలిటీల పరిధిలో మేకల మండి క్రైబజార్ కిందికి తీసుకురావడం ద్వారా మున్సిపాలిటీలు ఆదాయాన్ని పొందుతున్నాయని, కార్పొరేషన్ అధికారులు ఈ తరహా ఆలోచన చేసి కళ్యాణ్ నగర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న మేకల మండిని క్రైబజార్ కిందికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు సాధుల శివ, ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, వినయ్, మహేష్ పాల్గొన్నారు

## మొండి బకాయి దారులకు అవగాహన . ఇంటింటా తిరుగుతూ పన్నులు వసూలు చేసిన అధికారులు ......

గోదావరిఖని ,ప్రభాతవార్త: .



........ మార్చి లోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్ళు సాధించడమే లక్ష్యంగా రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు , సిబ్బంది కృషి చేస్తున్నారు. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ , కమిషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )లు నిత్యం పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తున్నారు. బుధవారం నాటికి ప్రైవేటు ఆస్తుల ఇంటి పన్ను 53 శాతం , ప్రభుత్వ ఆస్తుల నుండి 92 శాతం వసూలు కాగా మిగతా బకాయలు వసూలు చేయడానికి కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో నగర పాలక సంస్థ ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ స్వయంగా మొండి బకాయ దారుల ఇళ్లకు వెళ్ళి అవగాహన కల్పిస్తున్నారు. పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని సూచిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలకు మైకులు అమర్చి వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. ఏళ్ల తరబడి వసూలు కాని భారీ మొత్తం బకాయలను వసూలు చేయడానికి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఇచ్చిన నోటీసులకు స్పందన వచ్చిన నేపథ్యంలో ఇదే తరహాలో మరి కొన్ని ఆస్తులకు కూడా ఈ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బకాయదారులు తమ పన్నులను ఫిబ్రవరి లోగా చెల్లించనట్లయితే మార్చి నెలలో చట్ట ప్రకారం ఆస్తులను జప్తు చేయడం జరుగుతున్నదని డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి తెలిపారు. జప్తుల బారిన పడకుండా సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు బకాయిదారులకు అవగాహన కల్పిస్తూ పన్నులు వసూలు చేశారు

## మున్నూరు కాపు సంఘము నాయకుల ముందస్తు అరెస్ట్

జూలపల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వం చేసిన కుల గణన విషయంలో బీసీల జనాభా తగ్గించడం విషయంపై,కుల గణన పూర్తిగా తప్పుడు లెక్కలు అని బీసీలకు అన్యాయం జరిగిందని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి హౌస్ ముట్టడి ఉన్నందున జూలపల్లి మండలం మున్నూరు కాపు సంఘ నాయకులను ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి,పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో మున్నూరు కాపు సంఘ నాయకులు దండె వెంకటేశం, కొప్పుల మహేష్,వసునూటి శ్రీనివాస్,గాండ్ల హరీష్,రాజేందర్, పోలీసు కానిస్టేబుల్స్ శాంతయ్య,స్వామి తదితరులు ఉన్నారు.

## బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం తగదు

ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్



గోదావరిఖని, ప్రభాతవార్త. రాష్ట్రంలో నవంబర్ 30, 2023న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని దాదాపు 206 పోలింగ్ బూత్‌లలో ఎన్నికల విధులు నిర్వహించిన వారికి బిల్లులు చెల్లింపులో నిర్లక్ష్యం చేయడం తగదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఆరోపించారు. ఎన్నికల విధులు నిర్వహించి సిబ్బంది, ఇబ్బంది పడకుండా వాళ్ళందరికీ కాంట్రాక్టు పద్ధతిన స్థానిక, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ స్టేషన్‌లలో సౌకర్యార్థం కొరకు టెండర్ల ద్వారా టెంట్ హౌజ్ సామాగ్రి, హోటల్ భోజనాలు, కిరాణం, సామాన్లు, సౌండ్ బాక్స్‌లు, స్వీట్లు, స్వశక్తి మహిళా గ్రూప్స్ సభ్యుల ద్వారా భోజనాలు తదితర వారితో పనులు చేయించి 15 నెలలు గడిచినా ఇప్పటి వరకు కూడా బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడంతో పనులు చేసిన వారు, వారి కుటుంబాలు రోడ్డు పడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీ ఎన్నికలలో పని చేసిన వారికి పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించాలని, రాష్ట్ర ఆర్థిక శాఖ నుండి 61 లక్షల రూపాయలు నిధులు విడుదల అయినట్టు సమాచారం ఉందని, జిల్లా ట్రెజరీ నుంచి సంబంధించిన అధికారుల ద్వారా పనులు చేసి 15 నెలల నుండి వేచి చూస్తున్న వారికి మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్లక్ష్యం చేయకుండా త్వరిత గతంగా వారి వారి బిల్లులు మంజూరు చేయాలని, వారు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యారంగమే సమాజాన్ని సరైన విధానంలో నడిపిస్తుంది

బోనకల్. ప్రభాతవార్త,,

విద్యా రంగమే సమాజాన్ని సరైన విధానంలో నడిపిస్తుందని, ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందిన సమయంలో ఎంత ఆస్తి ఉందో, ఎమ్మెల్సీగా 6 సంవత్సరాలు పని చేసిన తర్వాత కూడా అంతే ఆస్తి ఉందని, ఎమ్మెల్సీ ద్వారా అదనంగా, అక్రమంగా తాను ఏమి సంపాదించలేదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కలకోట, బోనకల్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గురుకుల బాలికల విద్యాలయంలో గురువారం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే పని చేశానన్నారు. అనేక సమస్యల పరిష్కారంలో తాను కీలకపాత్ర నిర్వహించినట్లు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సంపేట పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ అన్నారు. బుధవారం పట్టణం లోని ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి మున్సిపల్ కార్యా లయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో నెక్కొండ రోడ్డులో గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనకాల, నెక్కొండ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే దారిలో, ద్వారకపేటరోడ్డులో, రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళ్లే దారిలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు కేవలం మామూళ్లకు అలవాటు పడ్డారని, సామాన్య ప్రజలు ఒక ఇల్లు నిర్మాణం చేసు కోవాలంటే నెలల తరబడి మున్సిపల్ కార్యాలయం చుట్టు తిరిగి పర్మిషన్ ఇవ్వకుండా, అదే డబ్బున్న బడాబాబులు డబ్బులు ఇవ్వగానే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ యదేచ్ఛగా దోపిడి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల రమేష్, గణిపాక బింధు, భైరబోయిన నర్సయ్య, జన్ను విజయ, దొమ్మాటి విమల, జీ.లక్ష్మి, జె.సమ్మక్క, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రతిభ, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఎఫ్ఎమ్ఎమ్, ఐజేఎం సంస్థల వారి సహకారంతో నిర్వహిస్తున్న మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి నిర్మూలనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆర్డీవో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా వివిధ రూపాల్లో లాభాపేక్షతో మహిళలను, పిల్లలను ఆడా , మగా తేడా లేకుండా జరగడం ఆందోళనకర విషయమన్నారు. ముఖ్యంగా మహిళలకు సినిమా నటిగా, చదువు ఎక్కువ లేకున్నా పెద్ద ఉద్యోగం అని నమ్మించి వ్యభిచార గృహాలకు, అవయవాలను అమ్మడానికి, తక్కువ వేతనానికి వెట్టిచాకిరి, బిచ్చమెత్తడానికి అమ్ముతున్నారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడటం చట్టరీత్య నేరమని ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే 1930, 181, 1098, 112కు ఉచితంగా ఫోన్ చేసి వెంటనే నేరాల నివారణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, వెంకటాచారి, నరేష్, సిబ్బంది వెంకట్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ అందజేత

**నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** పట్టణంలోని జడ్పిహెచ్ఎస్(బాయ్స్) పాఠశాలకు వాటర్ కూలర్‌ను దాత గాదెగోని రాజుగౌడ్-సంధ్య తన తండ్రి గాదెగోని సారయ్య జ్ఞాపకార్ధంగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొర్ర సారయ్య వారిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో మరిన్ని మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గాదెగోని చిరంజీవి, విక్రం, నవీన్, గణేష్, ఉపాధ్యాయులు, ఎల్.రమేష్‌కుమార్, డీ.రమేష్, ఎం.రమేష్, రవికుమార్, గోపాల్‌రావు, బిక్షపతి, బుచ్చిరాములు తదితరులు పాలొనగన్నారు.



## పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఉపాధ్యా అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్సీ ఇంచార్జి చాడ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా నియోజకవర్గంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కట్ల రామచందర్‌రెడ్డి, గుడిపూడి రాధకృష్ణ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వన్నాల శ్రీరాములు మాట్లా డుతూ పులి సరోత్తంరెడ్డికి మొందటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించామని ఉపాధ్యాయులను అభ్యర్థించ వలసిందిగా కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జి బైరి మురళీకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపల్లి నరసింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు, జిల్లా కార్యదర్శి తడక అశోక్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్‌సింగ్, వనపర్తి మల్లయ్య, నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దుగ్గొండి బీసీ హాస్టల్‌లో వైద్య పరీక్షలు

దుగ్గొండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండల కేంద్రం బీసీ హాస్టల్‌లో దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డా.కిరణ్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండటంతో పాటు మన చుట్టు పరిసరాలనను పరి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రాకేష్, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెఎన్ మనోజా, ఏఎన్ఎం సరస్వతి, ఆశ సరళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని నారాయణతండా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డెంగ్యూ కేసు నమోదైన రోగి మల్లంపల్లి గ్రామంలో ఉన్నందున డా.కిరణ్‌రాజ్, భరత్‌కుమార్‌లు సందర్శించి పలు అంశాలపై అవ గాహన కల్పించారు. మలేరియా అధికారి పర్యవేక్షణలో దోమలు రాకుండా దోమల మందును పిచికారి చేయించారు. దోమతెరలు వాడా లన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న గుంతలలో నీరు నిల్వఉండకుండా చూసుకోవాలన్నారు. పగిలిన పెంకులు, సీసాలు, కొబ్బరి చిప్పలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి నంద, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## నేడు అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**ఖానాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** నేడు మండల కేంద్రంలో గల అభయాంజనేయస్వామి 8వ వార్షికోత్సవం సందర్భంగా సొసైటి ఆవరణంలో హోమం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు అభయాంజ నేయ కమిటీ సభ్యులు ఒక ప్రకటణలో పేర్కొ న్నారు. ఈ కార్య క్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ప్రత్యేక పూజా కార్య క్రమాల్లో పాల్గొనడంతో పాటు మధ్యాహ్నం మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు.

## నేడు అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో నేడు అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నట్లు స్థానిక శ్రీభ్రమరాంబ సమేత సిద్ధేశ్వరాలయం అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయిశాస్త్రీలు తెలిపారు. ఉదయమే అఖండ దీపారాధన, మహాగణపతిపూజ, నవగ్రహాల పూజ, పుణ్యాహవాచనంతో పాటు హనుమాన్ విగ్రహానికి పంచామృతాలతో అభిషేక పూజలు చేపడు తామన్నారు. ఇందుకోసం భక్తులు, గ్రామస్తులు, ఉదయమే పూజా సామాగ్రితో తరలిరావాలన్నారు. అలాగే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ దంపతులు కంది విజయగోపాల్‌రెడ్డిలు పాల్గొంటారన్నారు. కాగా విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో స్థానిక సిద్దేశ్వరాలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన వసతులు కల్పిస్తున్నారు.

## బస్సులో పోగొట్టుకున్న మొబైల్ అందజేత

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త




బస్సులో ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న మొబైల్‌ను నర్సంపేట ఆర్టీసిలో తిరిగి అందించారు. వివరాల్లోకి వెళితే దగ్గుల స్వరూప్ ప్రభాకర్ అనే వ్యక్తి కరీంబాద్ నర్సంపేట నుండి ఓటాయి బస్సు ఎక్కి పొగుళ్లపల్లి గ్రామంలో దిగారు వారి యొక్క సెల్‌ఫోన్ సుమారు 20వేల విలువగల బస్సులో మరిచిపోయారన్నారు. ఇది గమనించిన కండక్టర్ కొమ్మాలు, డిపో మేనేజర్ ప్రసూనల లక్ష్మి ఆదేశానుసారం అట్టి సెల్‌ఫోన్‌ను స్వరూప్‌కి కంట్రోలర్ శ్రీనివాస్, ఖలీం సమక్షంలో అందజేశారు. దీంతో వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

దుగ్గొండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నీలం కట్టయ్య భార్య నీలం పుష్పలీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్ నీలం పైడయ్య, నాయకులు బాబురావు, లాండె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్‌పై పయనిస్తూ...ప్రజలతో మమేకమవుతూ..

– పాలకుర్తి సీఐ పల్లెల్లో సైకిల్‌యాత్ర

**పాలకుర్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** సాధారణంగా పోలీసులంటే ఎవరికైనా కాస్త భయం ఉంటుంది. దగ్గరకు వెళ్లడానికి సైతం జంకుతారు. కానీ కొన్నిళ్లుగా ఈ పరిస్థితులు మారుతున్నాయి. సమాజంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను మెరుగు పడుతోంది. దీంతో వాళ్లు ప్రజలతో మమేక మవుతూ నేరాలు నియంత్రణలో ముందుకు సాగుతున్నారు. ఈ తరహాలోనే పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి ఏడాదిగా మారుమూల గ్రామాల్లో తండాల్లో సైకిల్ యాత్ర చేపడుతూ కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు.పాలకుర్తి సిఐగా మహేందర్ రెడ్డి 2024 ఫిబ్రవరి 12న బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి ఆయన స్టేషన్లో ఫ్రెండ్లీ వ్యవస్థను మరింతగా మెరుగుపరిచారు. సమాజంలో పోలీసుల పాత్ర కీలకమని చాటి చెబుతూ.. పల్లెల్లో సైకిల్ యాత్ర చేపట్టారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలు తండాల్లో నిత్యం సైకిల్ పై తిరుగుతూ ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించడం మొదలుపెట్టారు. సమాజంలో ఎటువంటి అలజడులు, నేరాలు, ఇతరత్రా సంఘటనలు జరిగిన తమకు తెలియజేయాలని హితబోధ చేస్తూ ముందుకు సాగారు. అలాగే నిషేధిత గుట్కాలు, మత్తు పదార్థాలు, మట్కా , గంజాయి ఇతర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని పదేపదే చెబుతూ సైకిల్ యాత్ర చేపట్టడం తో ప్రజలు ఆయనను మరింతగా ప్రశంసిస్తున్నారు. విధి నిర్వహణలో శభాష్ పోలీసు అంటూ కొనియాడుతున్నారు.





**– అనతికాలంలోనే విశేష ఆదరణ..:**

పాలకుర్తి సీఐగా అనతి కాలంలోనే విశేష ఆదరణ పొందిన సీఐ మహేందర్ రెడ్డి.. మూఢనమ్మకాలు వీడటంపై కూడా తరచూ అవగాహన కల్పిస్తున్నారు. సైకిల్‌పై వెళ్తూ నిత్యం ఉదయం గ్రామస్తులను ఒకచోట కలిసి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెబుతుంటారు. వాటి ప్రాముఖ్యతను వివరించి నేరాల నియంత్రణలో కీలకమని తెలియజేశారు. సర్కిల్ పరిధిలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్సైలతో కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. పాలకుర్తి మండలంలో 36 పంచాయతీలు, దేవరుప్పులలో 32, కొడకండ్లలో 21పంచాయతీల పరిధిలో ఆయన సైకిల్ యాత్ర చేపట్టడం విశేషం. ఇప్పటివరకు అన్ని పంచాయతీలను ఆయన సైకిల్ పై చుట్టేశారు. పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల ఉత్తమ సేవ అవార్డును సైతం దక్కించుకున్నారు.

**– బస్టాండ్‌ను పునః ప్రారంభించడంలో కీలక పాత్ర..:**

పాలకుర్తి పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ గత కొన్నేళ్లుగా నిరాదరణకు గురి కాగ శిథిలావస్థకు చేరింది. రాజీవ్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో ఆర్టీసీ బస్సులు బస్టాండ్ కు వెళ్లేలా ఎస్ఐలు పవన్ కుమార్, లింగారెడ్డితో ఆర్టీసీ అధికారులకు సమాచారం తెలియజేశారు. బస్సులను బస్టాండ్ లోనే నిలిపేలా వారు చర్యలు చేపట్టారు. ఫలితంగా బస్సుల రాకపోకలతో బస్టాండ్ కు కొత్త కళ వచ్చింది. స్థానికులు సైతం ఈవిషయంపై హర్షిస్తున్నారు.

**– సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి..: (మహేందర్‌రెడ్డి సీఐ, పాలకుర్తి)**

తాను ప్రతిరోజు సైకిల్ యాత్ర చేపట్టి గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నాను. ఫలితంగా చాలా మంది ముందుకు వచ్చి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాగే గ్రామస్తులను ఒకచోట చేర్చి చెడు వ్యసనాలకు నేటి యువత దూరంగా ఉండేలా ప్రతీఒక్కరు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. సమాజంలో పోలీసు పాత్ర కీలకమని గుర్తించాలని చెబుతుంటాను.

# రుణం చెల్లించాలని బ్యాంకు అధికారుల ఒత్తిడి

– ఇంటిగేటు తీసుకెళ్లాలని రైతుకుటుంబం ఆవేదన



**పాలకుర్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** రుణం చెల్లించాలని బ్యాంకుఅధికారులు ఓ కుటుంబాన్ని నిలదీసిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఏడునూతల గ్రామంతో పాటు మండలానికి చెందిన కొందరు రైతులు స్టేషన్‌ఘన్‌పూర్ డిసిసిబి బ్యాంకు నుంచి పాడిపరిశ్రమ కోసంరుణం తీసుకున్నారు. గ్రూపులుగా 10మంది 2021లో రూ.8.72లక్షల వరకు రుణంతీసుకొని పంచుకున్నారు. తిరిగి చెల్లించే క్రమంలో కొందరు రైతులు వాయిదాలను కట్టలేదు. 2023లోనే చెల్లించాల్సి ఉంది. కానీ బ్యాంకు అధికారులు లోను చెల్లించని వారికి నోటీసులు ఇచ్చి రికవరీ కోసం ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రేమలత కుటుంబానికి నోటీసులు ఇవ్వడానికి వెళ్లగా అనుకోని సంఘటన చోటుచేసుకుంది....... అధికారులు, కుటుంబ సభ్యులకు మధ్య కాసేపు గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఓ కుటుంబ సభ్యుడు ఆగ్రహించి రుణం కట్టడం ఇబ్బందిగా ఉందని, ప్రస్తుతం గేటు తీసుకెళ్లాలని సూచించారు. అధికారులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేయగ.. తానే స్వయంగా గేటుని తీసి అప్పజెప్పే ప్రయత్నం చేశారు. తొలగించిన గేటును ఇంటి ముందు ఉన్న ట్రాక్టర్లోకి పెట్టారు. చివరకు అధికారులు రుణం సకాలంలో కట్టాలని చెప్పి వెనుతిరిగి వెళ్లిపోయారు. గేటు వారి నివాసానికి పరిమితమైంది. ఈ సంఘటన సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారింది. ఈ సంఘటనపై బ్యాంకు అధికారులను వివరణ కోరగా నోటీసులు ఇవ్వడానికి వెళ్ళామని వారు సమాధానమిచ్చారు.

# విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు

– ప్రతీఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలి

– సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

**జనగామ టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ రాజ్యాంగంను కల్పించిన హక్కులను తెలుసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతీఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకొని ఉండాలన్నారు. సుప్రీంకోర్టు ఆహక్కులను పరిరక్షిస్తూ ఉంటుంది చదువుకోవటం ఒకహక్కు, ఎదుగుదల, అన్ని విషయాలలో పాల్గొనటం ఇలాంటివి ప్రతిదీ రాజ్యాంగంలో రాతపూర్వకముగా పొందపరిచారన్నారు. మగవారికి వివాహము వయసు 21సంవత్సరాలు, ఆడవారికి 18 సంవత్సరాలు అన్నిచట్టాలు రూపొందించారు. అలాగే హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి విద్యార్థులకు వివరించారు. బయట తెలియని వ్యక్తులతో ఎక్కువ మాట్లాడరాదని, వారు ఏమి ఇచ్చిన తీసుకోరాదన్నారు. ఎక్కువ సమయం విద్యపైనే శ్రద్ధ ఉంచాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. మా సంస్థ ఎప్పుడు పిల్లలకు స్నేహభావంతోటే మెలుగుతుంది అన్నారు. జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ 2024లో చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ అనే స్కీముని ద్వారా పిల్లలకు, విద్యార్థులకు ఫ్రెండ్లీగా ఉండాలని భావనతో ఈ స్కీమును మొదలుపెట్టడం జరిగినది. అలాగే మీస్కూల్ ఆవరణలో ఒక కంప్లైంట్ బాక్స్‌ను పెట్టడం జరుగుతున్నది. దాంట్లో మీకేమైనా సమస్యలు ఉంటే ఆ బాక్స్‌లో వేయగలరని తెలియజేశారు. వివరగా చదువు ఎంత ముఖ్యమో ఆటలు, వ్యాయామము కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.చంద్రమౌళి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బచ్చన్నపేట పీఎస్‌ను సందర్శించిన డీసీపీ

–వాగులనుంచి అక్రమంగా ఇసుకతరలించవద్దు




– సిద్దులగుట్ట బ్రహ్మోత్సవాల బందోబస్తుకు పరిశీలన

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** బచ్చన్నపేట మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసులు, రౌడీషీటర్ల వివరాలు, పలుకేసులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోచన్నపేట పెద్దవాగు చెక్ డ్యాంలను పరిశీలించారు. డ్యాంలనుండి వాగులనుండి అక్రమ ఇసుక తరలించకూడదని, వాగులోకి అక్రమర్యాంపు దారుల గుండా ట్రాక్టర్లు వెళ్లకుండా తవ్వి వేయాలని సూచించారు. అనంతరం సిద్దుల గుట్ట ఆలయాన్ని సందర్శించారు. సిద్దులగుట్ట ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఆలయ అధికారులు సిబ్బందితో కలిసి జరగబోయే శివరాత్రి బ్రహ్మోత్సవాల బందోబస్తు పై కావలసిన పోలీస్‌సిబ్బంది ఏర్పాట్లపై పరిశీలించారు. బ్రహ్మోత్సవాల విజయవంతంగా ముగింపువరకు పోలీస్‌బందోబస్తు నిర్వహణ ప్రత్యేకఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అబ్బయ్య, ఎస్ఐహమీద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందంవంశీ, అర్చకులు సిబ్బంది, పాలకమండలి సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# స్వామివార్ల సేవలో ఎమ్మెల్యే సందడి

**పాలకుర్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలం తొర్రురులో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్స వాన్ని బుధవారం నిర్వహించారు. శాసన సభ్యురాలు మామిడాల యశస్విని‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించు కుని పూజలు చేశారు. అభివృద్ధి, శాంతి, సమృద్ధి కోసం స్వామి ఆశీర్వాదాలు తీసుకున్నానని ఆమె తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించానన్నారు. అదే గ్రామంలో కొమరవెల్లి మల్లన్న పట్నానికి వెళ్లి, మల్లన్న స్వామివారిని దర్శించుకున్నారు. యశస్వినిరెడ్డి హాజరుతో భక్తులలో ఆనందం నెలకొంది. ఆలయకమిటీ, గ్రామపెద్దలు, భక్తులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, తదితరులు, ఉన్నారు.



# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిబ్బంది,
అధికారులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**సిరిసిల్ల బ్యూరో. ప్రభాతవార్త** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు జిల్లా ఆర్మడ్ విభాగం కూడా ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తొందని జిల్లా ఎస్పీ అభినందించారు.సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ (మోబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నందు గల పరేడ్ మైదానంలో సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాయుధ దళాల గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వీకరించారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఆర్మడ్ విభాగం కూడా ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తొందని అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికో సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.ఆర్మ డ్ రిజర్వ్/ సాయుధ దళాలు యాన్యువల్ మొబిలైజేషన్ శిక్షణలో బాగంగా సిబ్బందికి,అధికారులకు ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనల్ డ్రిల్, గార్డ్ మోంటింగ్, మాబ్ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, పికెట్స్, విఐపిబందోబస్త్ డ్యూటీస్,ప్రిసనర్,క్యాష్ ఎస్కార్ట్స్,లా అండ్ ఆర్డర్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ,శారీరక దారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవడానికి మోబిలైజేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అధికారులు, సిబ్బంది నిత్యాజీవితంలో వ్యాయామం,యోగా భాగం చేసుకుంటూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని,నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని ఎస్పీ తెలిపారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, రమేష్, సాయి కిరణ్, దిలీప్, రాజు, జునైద్, సిబ్బంది ఉన్నారు.




## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక మొబైలై జేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని స ర్ధపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ లో ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వి నియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు.ఈ శిక్షణలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు...

# పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత
లింగన్నపేట ఆరోగ్య కేంద్రము,ముచ్చర్ల ఉపకేంద్రము ఆకస్మిక తనిఖీ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని సిబ్బంది పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ రజిత హెచ్చరించారు. బుధవారము గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముచ్చర్ల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల రికార్డులను పరిశీలించి, వాక్సినేషన్ లో పిల్లలకు అందించే టీకాలు వారి వయసును బట్టి 05పిల్లలకు క్రమ పద్ధతిలో సరియైన రీతిలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని కోరారు. ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా టీకాలు వేయించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాలలోని రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని సిబ్బందిని తీవ్రంగా మందలించారు. మందలించి, పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటు రేబిస్ వ్యాక్సిన్, పాము కాటు వ్యాక్సిన్ ను అన్ని ప్రాథమిక కేంద్రాల్లో అందు బాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులకు సూచించి నారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనం రహదారి లోపాలను, అంబులెన్స్ వచ్చే విధంగా రహదారి మరమ్మత్తుల గురించి మండల ప్రజాపరిషత్ అధికారికి నివేదిక అందించ వలసిందిగా వైద్యాధికారికి సూచించినారు. జిల్లా వైద్యాధికారి వెంట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

త్వరలో జరిగే పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల పరచిన నరేందర్ రెడ్డి ని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి పేర్కొన్నారు .బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేయాలని సూచిం చారు . ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి పసుల వెంకటి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్ , నాయకులు అంతగిరి వినయ్ కుమార్, కొమ్ముల నర్సింగం, నర్సింహా రెడ్డి, రాజేశం, వీరేశం , సురేందర్ రెడ్డి, రజినీకాంత్, జమాల్, జెట్టి మల్లేశం , కర్ణాకర్ రెడ్డి , కిషోర్, మామిడి నరేష్ పాల్గొన్నారు .

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ రిమాండ్ చేసి నట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . కోనరావుపేట మండలం బావుసాయి పేట గ్రామానికి చెందిన గంట సమ్మవ్వ తన భర్త కొమురయ్య ఆదేశాల మేరకు పిడీఎస్ బియ్యం అక్రమంగా రహీంఖాన్ పేటలో కొనుగోలు చేస్తుండగా ఆమెను పట్టుకొని ఒక క్వింటాలు 50 కేజీల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు .సమ్మవ్వ తన భర్త కొమురయ్య పై కేసు చేసి రిమాండ్ చేశామన్నారు . పిడి ఎస్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసి రవాణా చేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

## కొమురయ్య కుటుంబానికి టిఆర్ఎస్ అండగా ఉంటుంది

**ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో నేత చిన్నకొమురయ్య మరణించగా అతడి కుటుంబాన్ని పరామర్శించిన ములుగుజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పరామర్శించి అతడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కవ్వంపెల్లి బాబు మాజీ ఎంపిటిసి జనగాం రవి గ్రామ కమిటీ ఆధ్యక్షుడు దాసరి రమేష్ అంబటి నర్సయ్య పొనగంటి రవి నారమల్ల సారంగపాణి బండారి రజినీకర్ లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

పరిమితికి మించి కూలీలను వాహనాల్లో ఎక్కిస్తే కఠిన చర్యలు ఎస్సై
కె.తిరుపతి రావు

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త,** నిత్యం వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాల అమలుకు చర్యలు చేపట్టారు.ఏజెన్సీ ప్రాంతంలో వివిధ రకాలైన వాహనాలలో నిత్యం వందలాదిమంది కూలీలు వ్యవసాయ పనులకు వెళుతుంటారు. ఈ క్రమంలో వారి భద్రత కొరకు వెంకటాపురం పోలీసులు ముందడుగు వేశారు.వెంకటాపురం మండలంలోని ఆలుబాక గ్రామ సమీపంలోని ముత్తారం క్రాస్ రోడ్డు వద్ద వెంకటాపురం ఎస్సై కె.తిరుపతిరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కె.తిరుపతి రావు మాట్లాడుతూ రైతులు మిర్చి కూలీలను బొలెరో,ట్రాక్టర్ ల లో తరలించే క్రమంలో వాహనాల పరిమితికి మించి కూలీల ను ఎక్కించవద్దని తెలిపారు.వాహనాలకు ధ్రువ పత్రాలు,డ్రైవర్ కి సరైన లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు.రైతులకు కూలీలను తరలించే వాహనాలు పరిమితికి మించి ఎక్కిస్తే ప్రమాదాలు జారుగుతాయని, ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం చట్ట రీత్యా నేరం అని అన్నారు.ఈ తనిఖీల్లో వెంకటాపురం ఎస్సై కె.తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది, ఆలుబాక సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుప్పి మాంసం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

30 కిలోల మాంసం స్వాధీనం గంభీరావుపేట, ప్రభాతవార్త:దుప్పి మాంసం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీహరి ప్రసాద్ తెలిపారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ శివారులోని అడ్డగుట్ట ప్రాంతంలో కోనరావుపేట మండలానికి చెందిన గంట కొమురయ్య బుధవారము దుప్పిని హతమార్చి మాంసం విక్రయిస్తుండగా సమాచారం మేరకు పట్టుకున్నట్లు వివరించారు. వేటాడి చంపిన దుప్పిని ముక్కలుగా చేసి విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. కొమురయ్య వద్ద విక్రయించడానికి ఉన్న 30 కిలోల దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడిన వధించిన ఉపేక్షించేది లేదని, వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. దాడులలో అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యాలు, స్వీయ క్రమశిక్షణ పై విద్యార్థులు దృష్టి పెట్టాలి

## - రిటైర్డ్ డిఎస్పి దామెర నర్సయ్య



కమలాపూర్, ప్రభాత వార్త:

విద్యతో పాటు మంచి అలవాట్లు, క్రమశిక్షణను పొందడం యొక్క ప్రాముఖ్యతను రిటైర్డ్ డిఎస్పి దామెర నర్సయ్య విద్యార్థులకు సూచించారు. కమలాపూర్‌లో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల కోసం బుధవారం నిర్వహించిన " సంస్కారా వికాస్ " శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు వారి లక్ష్యాలపై దృష్టి పెట్టాలని, మంచి అలవాట్లు వాటిని సాధించడానికి స్వీయ క్రమశిక్షణను అభివృద్ధి చేయాలని సలహా ఇచ్చారు. వృద్ధులు, పెద్దల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు, సిడబ్ల్యూసి సభ్యులు కజాంపురం దామోదర్ మాట్లాడుతూ తమ లక్ష్యాలను చేరుకోవాలంటే తమ అలవాట్లను లక్ష్యాయానికి అనుగుణంగా మార్చుకోవాలని సూచించారు. లక్ష్యం వైపు ఎదుగుతున్న క్రమంలో ఎదురయ్యే, తప్పుదారి పట్టించే దురలవాట్లకు దూరంగా ఉండాలని, స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ అవాంతరాలను అధిగమిస్తూ ఉన్నతమైన ఆలోచనలతో ఉన్నత స్థితిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు జి. సునీత అధ్యక్షత వహించగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ హన్మకొండ కార్యదర్శి తేరాల యుగంధర్, సభ్యులు మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణం... రమణీయం శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం



జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం కమనీయం.... రమణీయంగా కన్నుల పండుగగా జరిగింది. శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో 86వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణము వేద మంత్రోత్సవాల మధ్య ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అంగరంగా వైభవముగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ ట్రస్టీ అయిన కొండూరు కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నేత్ర పర్వంగా వీక్షించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కొండూరు కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నపూర్ణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో దాతల [illegible] నవాకారాలతో కళ్యాణం, మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ కొండూరు కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టిబి రహిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -- డిటిసీవో రవీందర్ రెడ్డి




జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

భారత ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని టిబి ముక్త్ గ్రామ పంచాయతి/మున్సిపాలిటి కార్యక్రమంలో భాగంగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో నిక్షయ్ షివిల్ కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో టిబి లక్షణాలు ఉన్న వారికి ఆధునిక యంత్రం ట్రునాట్ మిషన్ ద్వారా టిబి పరీక్షలు నిర్వహించారు. అవసరమయిన వారికి ఎక్స్ రే లు తీశారు. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలలో ఎక్కువగా దుమ్ము, ధూళి, పొగ ఉన్న ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుంది కనుక టిబి వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలు చేయించుకోవాలని, టిబి రహిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, వావివాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందన, డాక్టర్ కార్తిక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు రత్నకుమారి, అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్, మెప్మా ఎడిఎంసి మానస, పిపియం కో ఆర్డినేటర్ అశోక్, ఆరోగ్య శాఖ సిబ్బంది రాధ, నరేందర్, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుర్ర దశ గౌడ్ కు ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేసుకొని ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. బుధవారం టిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు దశ గౌడ్ ను పరామర్శించి ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. సెస్ డైరక్టర్ హరిచరన్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సీనియర్ నాయకులు కొండ కనకయ్య,మెరుగు శ్రీనివాస్ గౌడ్, ఇర్లపెల్లి రాజు, తిరుపతి తదితరులు ఉన్నారు.



# తాత్కాలికంగా సిసిఐ పత్తి కొనుగోళ్ళ నిలిపివేత

## -- మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఆధార్ సర్వర్ డౌన్ అయిన కారణంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో సిసిఐ పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి రైతులు వారు పండించిన పత్తిని మార్కెట్ యార్డుకు గాని సిసిఐ నోటిఫైడ్ చేసిన జిన్నింగ్ మిల్లులకు గాని తీసుకురావద్దని ఆమె తెలిపారు. ఆధార్ సర్వర్ పునరుద్ధరణ అయిన తర్వాత ఎప్పుడు కొనుగోళ్ల ప్రారంభిస్తాము అనేది పత్రికా ముఖంగా రైతులకు తెలియజేస్తామని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె సూచించారు.

# ఉపాధ్యాయుడుగా మున్సిపల్ కమిషనర్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పన్నుల వసూలులో భాగంగా పట్టణంలోని ఓ పాఠశాలకు వెళ్లిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య టీచర్ గా మారి పిల్లలకు భవిష్యత్తు పాఠాలు వివరించారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఇంటి పన్ను వసూలు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టణంలోని పలు వీధుల్లో తిరిగి ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య న్యూ కాకతీయ పాఠశాలలో సిబ్బంది ఇంటి పన్ను తీసుకుంటుండగా వెళ్లగా ఆయన ఆ పాఠశాలలోని పదవ తరగతి పిల్లలకు భవిష్యత్తు పాఠాలను వివరించారు. తాను కూడా టీచర్ గా పనిచేసి, కష్టపడి గ్రూప్ - 1 పరీక్ష రాయడం ద్వారా కమిషనర్ అయ్యానని, మీరు కూడా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిల్లలకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్, గోపాల్, వెంగల్ రావు, కిషన్ రావు, ప్రతాప రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షం

## కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు అవస్థలు : చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

మాజీ సిఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహ రావు తెలిపారు. వేములవాడ రూరల్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం చెక్కపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. గడిచిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు ఇచ్చే రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల వలే పనిచేసి బిఆర్ఎస్ బలాన్ని, బలగాన్ని చూపించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోస్కుల రవి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హనుమాన్లు, తాజా, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, మాఘ పౌర్ణమి విశిష్ట థితి పురస్కరించుకొని, ఆంజనేయస్వామి వారికి అభిషేకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త జిల్లా కేంద్రం అరవింద్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, మాఘ పౌర్ణమి విశిష్ట థితి పురస్కరించుకొని, ఆంజనేయస్వామి ఉత్సవమూర్తికి ఫల పంచామృత అభిషేకం, ఘనంగా జరిగింది. ఈ అభిషేక కార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రామేశ్వరి పాల్గొని విశేష పూజలు జరిపారు. ఒకవైపు ఫల, పంచామృత అభిషేకం జరుగుతుంటే, మరొకవైపు మాతలు సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం జరిపారు. అనంతరం మహా అన్నదానం జరిగింది. వందల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ, ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ బట్టు సుధాకర్, ట్రస్టీలు వీరబత్తిని శ్రీనివాసు, కొత్త మోహన్, గుడి కందుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, అనంత ప్రేమ్ కుమార్, కోశాధికారి కొత్తపల్లి శ్రీనివాస్, నూనె రాధా కిషన్, కొత్తపెల్లి నాగభూషణం, ఎలగందుల నాగభూషణం, ఉటూ రు ఉమాపతి, ముసిపట్ల లక్ష్మీనారాయణ, ఎర్ర రంజిత్, జీడిగే రాము, బట్టు అరుణ్, రావి కంటి రాములు, ఎన్నాకుల అశోక్, భక్తులు మాతలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" కో బ్రదర్ కొడుకు "స్వరూప్ గౌడ్" వివాహం .జరిగింది. ఈ సందర్భంగా బుధవారం రిసెప్షన్ సందర్భంగా నూతన వధూవరులను మాజీ మంత్రులు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి "జి.రాజేశం గౌడ్" తో పాటు మాజీ మంత్రి "సుద్దాల దేవయ్య" మాజీ శాసనసభ్యులు "సత్యనారాయణ గౌడ్" బి.ఆర్.ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ "సిద్దయ్య" జగిత్యాల వాస్తవ్యులు "పులి తిరుపతి గౌడ్" "శ్రీనివాస్ గౌడ్" బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## మహా కుంభమేళాలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా కు తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా వెళ్లారు. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో నది సంగమం లో పుణ్య స్నానం ఆచరించి అనంతరం కాశి విశ్వనాధ్ ఆలయంలో కాశి విశ్వనాథుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల రూరల్ ప్రభాత వార్త*

జగిత్యాల మండలం రూరల్ అంబారి పేట్ తాటిపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోని పూజలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గొర్రెలకు ( షీప్ పాక్స్ )అమ్మ తల్లి టీకాలు

*జగిత్యాల రూరల్ ప్రభాత వార్త*

జగిత్యాల మండలం రూరల్ బాల పెల్లిలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి గొర్రెల మేకల అమ్మ తల్లి టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం బాల పెల్లి గ్రామంలో గొర్రెలకు

## మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం వ్యక్తం ఎంఎస్పి

### జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ.

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త** జగిత్యాల పట్టణ కేంద్రంలో బుధవారం ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేస్తూ అనేక సామాజిక ఉద్యమాలు, ఉద్యమాల ద్వారా సబ్బండ వర్గాలకు సేవలందించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందన్నారు. 1994 ఉద్యమం స్థాపించి నేటి వరకు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి ఆరోగ్యశ్రీ, వృద్ధుల వితంతుల పింఛన్, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్, లాంటి ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించడం ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహాజన నేత



మందకృష్ణ ను ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం దళిత జాతి గర్వించదగ్గ విషయమని ఆయన సేవలు ను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఆమోదంపై ఎమ్మార్పీఎస్ నేతలు స్వాగతిస్తున్నామని రిజర్వేషన్ల ఎచ్చు తగ్గుదలను త్వరగా పూర్తిచేసి సంపూర్ణ ఏబిసిడి వర్గీకరణ చేస్తారని మాదిగల ఆకాంక్ష నెరవేర్చే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ నక్క సతీష్, కొ ఇంచార్జ్ పొడేటి సునీల్, పట్టణ అధ్యక్షులు బొల్లారం దివాకర్, రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్, ఉపాధ్యక్షులు మల్యాల జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ఆరోగ్యం పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్



**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ బుధవారం రోజున పౌష్టికాహారం ఆరోగ్యం పై శిక్షణ తరగతులకు హాజరై ఆహారం పౌష్టికాహారం ఆరోగ్యం పట్ల స్వశక్తి సంఘాల సభ్యులకు పూర్తి స్థాయిలో సెర్ప్ సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం పట్ల సరియైన ఆహారం తీసుకోవడం ఇంట్లో ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవడం గర్భిణీ స్త్రీలు బాలింతలు తమ ఆరోగ్యం పట్ల పిల్లల కు మంచి ఆహారం ఎలా ఎటువంటి వి అందించాలి అనే అంశాలపై వెయ్యి రోజుల ప్రణాళికలు రూపొందించుకొని వారి కుటుంబం పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ఉండేలా పూర్తి స్థాయిలో అవగాహన శిక్షణ కార్యక్రమాలు చేయాలని అన్నారు ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతూ ఇట్టి శిక్షణ తరగతులు రెండు బ్యాచ్ లుగా చేసి 9 మండలాల చొప్పున శిక్షణా ఇవ్వడం జరుగుతుందని శిక్షణ పొందిన ఎపియం సిసి లు మండల స్థాయిలో గ్రామ స్థాయిలో మండల గ్రామ సమాఖ్య సభ్యులకు వి.ఓ.ఏ.లకు కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించి గ్రామాల్లో హెచ్.డి.కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు ఇట్టి శిక్షణ తరగతులకు జిల్లా శిక్షకులు హెచ్.డి. వింగ్ డిపియం మల్లేశం డిపియం లు మానిక్ రెడ్డి విజయభారతి వనజ వెంకటేష్, శిక్షకులు ఎపియం లు శంకర్ రామదేవిలు 9 మండలాల ఎపియం లు, జిల్లా సిబ్బంది సి.సి.లు యం.ఎస్.సి.సి.లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

### భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు.

### భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేటలో 200 సంవత్సరాల క్రితం వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 12 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున స్వామి వారి కళ్యాణాన్ని ప్రజల కనుల విందుగా కల్యాణ వేదికపై ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఉపాసకులు శ్రీ ఆరుట్ల పూర్ణచంద్ర చార్యుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఉదయత్ పూర్వం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి మూల విరాట్ కి భక్తుల చే పంచామృతలతో అభిషేకం నిర్వహించారు తదుపరి భక్తులతో కలిసి స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలోని కళ్యాణ మండపంలో కి తీసుకువచ్చి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఉదయం



11 గం లకు కన్నుల పండగగా వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగ0గా మహిళలు తీసుకువచ్చిన ఒడిబియ్యాన్ని స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాదా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న దావ వసంత సురేష్

*జగిత్యాల రూరల్ ప్రభాత వార్త*



జగిత్యాల మండలం రూరల్ అంబారిపేట తాటిపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో అర్బన్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మ గంగాధర్ ఆనంద రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శీలం ప్రియాంక ప్రవీణ్ దామోదర్ రావు పాక్స్ చైర్మన్ సందీప్ రావు మాజీ సర్పంచ్ లు గంగాధర్ నడెం రత్న మాల శంకర్ బుర్ర ప్రవీణ్ గౌడ్ ఎల్ల గంగానర్సు రాజన్న లక్ష్మణ్ రావు తిరుపతి సీనియర్ నాయకులు గంగారెడ్డి కమలాకర్ రావు వెంకటేశ్వర్ రావు గంగారెడ్డి పట్టాన ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు ఉప అధ్యకుడు వోలెం మల్లేష్ అర్బన్ యూత్ అధ్యక్షుడు సాన్నిత్ రావు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం... .

### . పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

*కొడిమ్యాల, ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున స్వామివారిని స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పరిసర గ్రామాలు, మండలాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వేల సంఖ్యలో దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి అని స్వామివారిని తలుచుకుంటూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం రోజున మాఘ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు చేశారు. అలాగే పూజా కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం ఆలయ అర్చకులు, కార్యనిర్వాహణాధికారి వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కు చెల్లింపులలో భాగంగా రథం పైకి కోళ్ళు విసురుతూ గోవిందా..గోవిందా.. అను నామాలతో రథోత్సవంలో పాల్గొన్నారు.

# పొదుపు రుణ అవకాశాలను వినియోగించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:*


ప్రజలు లోన్ యాప్స్ , ప్రైవేట్ ఫైనాన్స్ లను, వడ్డీ వ్యాపారం ఆశ్రయించి నష్టపోకూడదని గవర్నమెంట్ ద్వారా గుర్తింపు పొందిన మాక్స్ సొసైటీ నందు సభ్యత్వం తీసుకొని పొదుపు రుణ అవకాశాలను వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజినల్ హెడ్ అబ్దుల్ హమీద్ తెలిపారు. బుధవారం అనుమల మండలం అనుమల గ్రామంలో శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ థ్రిప్ మరియు క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అండ్ ఎఫ్ బి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి మానవ వనరుల సమీకరణ, ఫైనాన్స్ బ్యాంకులతో పోటీగా ఎదగడం భవిష్యత్తులో ఊహాత్మక మార్కెట్ రికవరీ బ్రాంచ్ లో విస్తరణ ఎంప్లాయిస్ కు ఖాతాదారులకు మెరుగైన కమ్యూనికేషన్ మొదలు అంశాలపై తెలియజేశారు. హాలియా పట్టణం, అన్ని గ్రామాలలో ఫినో పేమెంట్ బ్యాంకు మినీ బ్యాంకు ద్వారా ఎన్ పి సి ఐ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ మేనేజింగ్



డైరెక్టర్ సోమనబోయిన శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరు నారాయణ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎడవల్లి సోమశేఖర్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, తక్కలపల్లి సైదులు, మాతంగి కాశయ్య, గ్రామ యువకులు, సిబ్బంది, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు జాతర కార్యక్రమాలలో పాల్గొన్న బుసిరెడ్డి

*పెద్దవూర, ఫిబ్రవరి 12 ప్రభాత వార్త*



సుంకిశాల తండా ముత్యాలమ్మ తల్లి జాతరకు బుధవారం ముఖ్య అతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తదనంతరం మాజీ సర్పంచ్ జ్యోతి రామకృష్ణ, గ్రామస్తుల ఆధ్వర్యంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. తదనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. బోనూతల శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి బుధవారం ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో తిరుమలగిరి సాగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, తిరుమలనాథ గుడి చైర్మన్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, కల్లూరి జానకి రామిరెడ్డి, కార్తీక్ రెడ్డి, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫ, చామల జయంత్ రెడ్డి, ఇస్రం లింగస్వామి, వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, కోడుమూరి నారాయణ రెడ్డి, అనుముల కోటేష్, పగిళ్ళ కోటేష్, పోలోజు రమేష్ చారి, నితిన్, పాశం శ్రీనివాస రెడ్డి, వెంకన్న యాదవ్, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, ఇస్రం ప్రశాంత్ మరియు ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# మద్యం శాఖ మంత్రి ఉన్నాడు కానీ విద్యా శాఖ మంత్రి లేకపోవడం బాధాకరం

### ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

**దేవరకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని విద్యార్థులకు అంద వలసిన స్కాలర్ షిప్స్ , ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయ కుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతూ సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మద్యం శాఖ మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు



ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగు తుందన్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలో ఈనెల 19 , 20 తేదీలలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులకు ఈ సందర్భంగా వెంకటేష్ పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు,

# గీత కార్మికుని కుటుంబానికి ప్రసన్న రాజ్ పరామర్శ

*కట్టంగూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండలం నారేగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత పారిశ్రామిక సొసైటీ మాజీ అధ్యక్షులు ఆకుల ఎల్లయ్య అనే గీత కార్మికుడు తన కుల వృత్తి నేపథ్యంలో ఛత్తీస్ ఘడ్ వెళ్లి కల్లు గీస్తున్న అతనికి అనుకోకుండా పక్షవాతం రావడంతో నారగూడెం తీసుకువచ్చారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ బుధవారం ఆకుల ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మండలంలోని కలిమెరలో చింతల పుల్లయ్య, కట్ట మల్లయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి ఏడుకొండలు, తెలంగాణ గౌడ సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్, చిట్యాల రాజిరెడ్డి, తెలంగాణ గౌడ సంక్షేమ నియోజక వర్గం నాయకులు వుడతల వెంకన్న గౌడ్, తిరుపతి గౌడ్, తండు సోమయ్య గౌడ్, ఆకుల నరేష్ గౌడ్, డెంకెల సందీప్ గౌడ్, ఆకుల సందీప్ గౌడ్, హరీష్ గౌడ్, మండల నాయకులు మేకల రమేష్, శిశుపాల్ రెడ్డి. జాన్ రెడ్డి ఖమ్మం పాటి నాగరాజు గౌడ్ తండు సోములు, కత్తుల సుదర్శన్, కత్తుల నాగయ్య, రూపని వెంకటయ్య, కుంచం వెంకటయ్య, కుంచం రోశయ్య చింతల నాగరాజు పాల్గొన్నారు.



# గుండె పోటుతో షేక్ మహబూబ్ మృతి

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త,:*

కొండమల్లేపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఖాజా మొహినుద్దీన్ తండ్రి షేక్ మహబూబ్ (85) గుండె పోటుతో తమ గృహంలో బుధవారం మృతి చెందారు. అయన కొంతకాలం నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో హాస్పటల్ వెళ్లే క్రమంలో స్వర్గస్తులయ్యారు. షేక్ మహబూబ్ పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, మీడియా, పత్రికా ప్రతినిధులు హాజరై వారి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# గ్రామాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:*



గ్రామీణ ప్రాంతాల్లోని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ అన్నారు. బుధ్వారం అనుమల మండలం పేరూరు గ్రామంలోని సబ్ సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇమ్యునైజేషన్ సెషన్ ను సందర్శించి ఆశా కార్యకర్తల, డ్యూ లిస్టు, ఈడిడి, హైరిస్క్, పి ఎన్ సి సెషన్ సైట్ రిజిస్టర్లను తనిఖీ చేసి ఆశ కార్యకర్తలకు తగిన సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా చవ్వాకుల రాజు

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:*



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా హాలియా మున్సిపాలిటీకి చెందిన చవ్వకుల వెంకటరమణ రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ ఇండియా చాప్టర్ షేక్ గౌస్ రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

# ఈతకు కొట్టేందుకు వెళ్లి.. నీట మునిగి యువకుడు మృతి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*

సరదాగా కాల్వలో ఈత కొట్టేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాడు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన ఖమ్మంపాటి సైదులు కుమారుడు అరవింద్(20) తన అమ్మమ్మ ఊరైన మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామానికి వెళ్లాడు. మంగళవారం గ్రామ సమీపంలో నల్లగొండ మండలం నర్సింగ్ భట్ల గ్రామ పరిధిలోని ఎస్ఎల్బీసీ కాల్వలోని నీటిలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అరవింద్ ప్రమాదవశాత్తు కాల్వలోని నీట మునిగి మృతిచెందాడు. అరవింద్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన నేరడకు తీసుకొచ్చారు. చేతికందొచ్చిన బిడ్డ తనువు చాలించడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించడం అందరినీ కలచివేసింది. కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి.

# పెద్దపల్లి వార్త

## శ్రీ సమ్మక్క సారలమ్మలకు జిఎం ప్రత్యేక పూజలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖని గంగానగర్ గోదావరి నది తీరాన ఉన్న వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను సింగరేణి ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణి ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపట్టుచున్న పలు ఏర్పాట్ల కోసం జిఎం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఎంతో మహిమ గల అమ్మవారి దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు అనుమతులు వచ్చాయని, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సూచనల మేరకు భక్తులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేపడు తున్నామని జిఎం తెలిపారు. సింగరేణి ఆర్జీ1 సహకారంతో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం, అమ్మవార్ల దర్శనానికి వెళ్లే భక్తులకు కోసం విద్యుత్తు సౌకర్యం, స్నాన ఘట్టాలు, పరిసర ఆలయ ప్రాంగణమంతా క్లెటింగ్, తదితర ఏర్పాట్ల కోసం సంబందిత అధికారులతో పర్యవేక్షించారు. భక్తులకు కనీస అవసరాలు కల్పించాలని, తాత్కలిక మోళిక వసతులు కల్పించి త్వరితగతిన కేటాయించిన పనులను పూర్తి చేయాలని సంబధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఐఇడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ ఆంజనేయ ప్రసాద్, ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, జెక్కబోయిన కనకయ్య, మోహన్ రెడ్డి, బంగారు చిన్న రాజన్న, వెంకన్న, సాయిలు, జనగామ సాయిలు, అర్కుటి రాయమల్లు, రామచందర్, సుందర్ రాజు, ముదారి నగేష్, భూమయ్య, ఉదరి కనకయ్య, వెంకన్న, ఆశాలు, ఈశ్వర, ఎర్ర మల్లయ్య, పర్వతాలు, భూమయ్య, నర్స య్య తదితరులున్నారు.

## బిల్లుల చెల్లింపులో నిర్లక్షం తగదు

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రాష్ట్రంలో నవంబర్ 30, 2023న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని దాదాపు 206 పోలింగ్ బూత్‌లలో ఎన్నికల విధులు నిర్వహించిన వారికి బిల్లులు చెల్లింపులో నిర్లక్ష్యం చేయడం తగదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఆరోపించారు. ఎన్నికల విధులు నిర్వహించి సిబ్బంది, ఇబ్బంది పడకుండా వాళ్ళందరికీ కాంట్రాక్టు పద్ధతిన స్థానిక, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ స్టేషన్‌లలో సౌకార్యర్థం కొరకు టెండర్ల ద్వారా టెంట్ హౌజ్ సామాగ్రి, హోటల్ భోజనాలు, కిరాణం, సామాన్లు, సౌండ్ బాక్స్‌లు, స్వీట్లు, స్వశక్తి మహిళా గ్రూప్స్ సభ్యుల ద్వారా బోభనాలు తదితర వారితో పనులు చేయించి 15 నెలలు గడిచినా ఇప్పటి వరకు కూడా బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడంతో పనులు చేసిన వారు, వారి కుటుంబాలు రోడ్డు పడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీ ఎన్నికలలో పని చేసిన వారికి పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించాలని, రాష్ట్ర ఆర్థిక శాఖ నుండి 61 లక్షల రూపాయలు నిధులు విడుదల అయినట్లు సమాచారం ఉందని, జిల్లా ట్రెజరీ నుంచి సంబంధించిన అధికారుల ద్వారా పనులు చేసి 15 నెలల నుండి వేచి చూస్తున్న వారికి మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్లక్ష్యం చేయకుండా త్వరిత గతంగా వారి వారి బిల్లులు మంజూరు చేయాలని, వారు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సమస్యలను అడిగి తెలుసుకున్న ఐఎన్‌టియుసి నేతలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



జిడికె 1వ గనిలో ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ సుంకరి నారాయణ ఆధ్వర్యంలో బుధవారం బాయి బాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గని కార్మికులను ఐఎన్‌టియుసి ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం దిశగా యాజమాన్యంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతనబోయిన సమ్మయ్య, గుండేటి శ్రీనివాస్, ఎల్.ఆంజనేయులు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కనకాల రమేష్ తదితరులున్నారు.

## మొండి బకాయి దారులకు అవగాహన .

*గోదావరిఖని ,ప్రభాతవార్త:*

మార్చి లోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్ళు సాధించడమే లక్ష్యంగా రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు , సిబ్బంది కృషి చేస్తున్నారు. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ , కమిషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు )లు నిత్యం పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తున్నారు. బుధవారం నాటికి ప్రైవేటు ఆస్తుల ఇంటి పన్ను 53 శాతం , ప్రభుత్వ ఆస్తుల నుండి 92 శాతం వసూలు కాగా మిగతా బకాయలు వసూలు చేయడానికి కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో నగర పాలక సంస్థ ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు ఆద్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ స్వయంగా మొండి బకాయ దారుల ఇళ్లకు వెళ్ళి అవగాహన కల్పిస్తున్నారు. పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని సూచిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలకు మైకులు అమర్చి వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. ఏళ్ల తరబడి వసూలు కాని భారీ మొత్తం బకాయలను వసూలు చేయడానికి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఇచ్చిన నోటీసులకు స్పందన వచ్చిన నేపధ్యంలో ఇదే తరహాలో మరి కొన్ని ఆస్తులకు కూడా ఈ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు బకాయిదారులకు అవగాహన కల్పిస్తూ పన్నులు వసూలు చేశారు

## ఆదాయం పెంచేందుకు దీర్ఘకాలిక ఆలోచనలు చేయడం లేదు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ అయినప్పటికీ కార్పొరేషన్ ఆదాయం మాత్రం పెరగడం లేదని, వచ్చే పాలకవర్గాలు కూడా కార్పొరేషన్ ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలని దీర్ఘకాలిక ఆలోచనలు చేయడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐవైఎఫ్ రామగుండం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖని భాస్కరరావులో బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నోటిఫైడ్ ఏరియా అనంతరం మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన రామగుండం అప్పటి పాలకవర్గం రామగుండం ప్రాంతంలో అసెస్మెంట్ ద్వారా వ్యాపార వాణిజ్య సముదాయాలను సరైన పద్ధతిలో కొలతలు తీసి మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం పన్నులు విధించడం ద్వారా మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడం జరిగిందని, ఇప్పుడు అలా చేయడం లేదని అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఇండస్ట్రీస్ వ్యాపార వాణిజ్య సముదాయాలను ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంక్‌లను రీ అసెస్మెంట్ చేసి ఆదాయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కొన్ని కార్పొరేషన్ మున్సిపాలిటీల పరిధిలో మేకల మండి కైతెబజార్ కిందికి తీసుకురావడం ద్వారా మున్సిపాలిటీలు ఆదాయాన్ని పొందుతున్నాయని, కార్పొరేషన్ అధికారులు ఈ తరహా ఆలోచన చేసి కళ్యాణ్ నగర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న మేకల మండిని కైతెబజార్ కిందికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు సాధుల శివ, ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, వినయ్, మహేష్ పాల్గొన్నారు.

## శివ పల్లి లో గడ్డివాము దగ్ధం

*ప్రభాత వార్త ఎలిగేడు*

ఎలిగేడు మండలంలోని శివ పల్లి గ్రామానికి చెందిన జక్కుల కొమురయ్య గడ్డివాము బుధవారం రోజున అంటుకొని దగ్ధం అయినట్టు బాధితుడు తెలిపాడు గడ్డివాము నిప్పు అంటుకోవడంతో దారి గుండా వెళ్తున్న వారు గమనించి నిప్పులు ఆర్పే ప్రయత్నం చేశారు మంటలు చెలరేగడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించక సిబ్బంది మంటలను ఆర్పేశారు గడ్డివాము పక్కన రెండు ఆవులు ఉండడంతో గాయాలైనట్టు తెలిపారు?నిప్పు ప్రమాదశాత్తు జరిగిందా ఎవరైనా అంటూ పెట్టారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

## మున్నూరు కాపు సంఘము నాయకుల ముందస్తు అరెస్ట్

*జూలపల్లి,ప్రభాతవార్త:*



ప్రభుత్వం చేసిన కుల గణన విషయంలో బీసీల జనాభా తగ్గించడం విషయంపై,కుల గణన పూర్తిగా తప్పుడు లెక్కలు అని బీసీలకు అన్యాయం జరిగిందని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి హౌస్ ముట్టడి ఉన్నందున జూలపల్లి మండలం మున్నూరు కాపు సంఘ నాయకులను ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి,పోలీస్ స్టేషన్ కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో మున్నూరు కాపు సంఘ నాయకులు దండే వెంకటేశం, కొప్పుల మహేష్,పసునూటి శ్రీనివాస్,గాండ్ల హరీష్,రాజేందర్, పోలీసు కానిస్టేబుల్స్ శాంతయ్య,స్వామి తదితరులు ఉన్నారు.

## వార్త విలేఖరి ని పరామర్శించిన ఎమ్మెల్యే

*ఓదెల ప్రభాతవార్త.*



వార్త జాతీయ దినపత్రిక ఓదెల మండల విలేకరి చెరుకు శంకరయ్య యొక్క తండ్రి చెరకు రాజవీరు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఓదెల మండలం కేంద్రంలో తన స్వగృహం వద్ద బుధవారం 9వ రోజు సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రాజవీరు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి రాజావీరు కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి కుమారులు వార్త విలేఖరి శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వాస్, మహేష్, వీరస్వామి, పృథ్వీరాజ్ లతోపాటు వారి కోడల్లను కూతులను అల్లులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కనగర్తి మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య గోపతి తిరుపతి సూత్రాల శ్రీనివాస్ రామడుగు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపిద్దాం

కాంగ్రెస్ ను ఛీకొడుతున్న జనం
కేసీఆర్ పాలనే కోరుకుంటున్న ప్రజానీకం
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్





**మల్యాల, ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింద ని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేసి బిఆర్ఎస్ సత్తా చాటాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, బుధవారం మల్యాల మండలం లో జరిగిన పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం లో దిశానిర్దేశం చేశారు. పార్టీ తరపున అవకాశం రాలేదని నిరుత్సాహ పడవద్దని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ల ఎన్నికలు ఉన్నందున అవకాశాలు కచ్చితంగా వస్తాయన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కూడా బాధపడే రోజు వచ్చిందని అన్నారు, కాంగ్రెస్ చెప్పిన బూటకపు హామీలపై ప్రతి ఒక్కరు ప్రజలకు వివరించాలనీ కోరారు,,,,అలాగే కేసిఆర్ ప్రభుత్వంలో చొప్పదండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు కూడా గ్రామాల్లో బలంగా వినిపించాలనీ, కార్య కర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా నాయకులంతా సమన్వ యంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మాదక ద్రవ్యాలతో భవిష్యత్ అంధకారం

చొప్పదండి ప్రభాతవార్త




యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్ ఐ విజయభాస్కర్ సూచించారు. మంగళవారం చొప్పదండి మండలం రుక్మాపూర్ మోడల్ స్కూల్లో మత్తు పదార్థాలపైన నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారమయం అవుతుందని,జీవితంలో నిష్ప్రయోజకులుగా మిగిలి పోతారని విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, నిమ్మల సుధాకర్ ఉపాధ్యాయులు ఎక్సైజ్ సిబ్బంది అశోక్,ప్రశాంత్,క్రిషిధర్ పాల్గొన్నారు

## గీర్వాణి విద్యార్థులు వేద గాయత్రి ఋషిపరివార్ సందర్శన.



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలో గీర్వాణి విద్యాలయంలోని విద్యార్థులు బుధవారం మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలోని వేద గాయత్రి ఋషిపరివార్ ఆశ్రమం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యం లో విద్యార్థు లందరికీ యోగ ,ధ్యానం, జ్ఞానం వంటి విషయాల గురించి అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో వేద గాయత్రి ఋషి పరివార్ సంస్థ నిర్వాహకులు ఆచార్య లింగమూర్తి, ఆచార్య నాగేంద్ర విద్యార్థులకు అద్భుత మైన, ఆనందమైన, ఆహ్లాదకరమైన హితబోధన చేశారు. ఆశ్రమంలోని ఋషి ప్రభాకర్ గురూజీ విగ్రహాన్ని సందర్శించడం వలన అచ్చమైన గురూజీ రూపమే అన్నట్లుగా అనిపించింది అని విద్యార్థులు తెలిపారు. అక్కడి వాతా వరణంలో చెట్లు, పంటలు గోశాలలు, పురాతన కట్టడాలకు ఉపయోగించిన సామాగ్రితో నిర్మించే భవనాలను సందర్శించడం తో విద్యార్థుల్లో మనో వికాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య, ప్రధానో పాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డి నేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, విద్యార్థులు పాల్గొన్నారు

## మానాల శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రథోత్సవం

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండలం మానాలలోని గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో జాతర ఉత్సవాల సందర్భంగా బుధవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు, ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి ఈ స్వామివారిని దర్శించుకున్నారు, అంతే కాకుండా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, తోపాటు పలువురు నాయకులు కూడా రథోత్స వంలో పాల్గొన్నారు,

## ప్రసూతి సేవలను వినియోగించుకోవాలి

మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సేవలను వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి కీర్తన అన్నారు ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సాత్విక అనే మహిళ పురిటి నొప్పులతో రాగా ప్రసవం చేశారు ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు గర్భిణీ స్త్రీలు డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని కోరారు ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులను సంప్రదించి డబ్బులను వృధా చేసుకోవద్దని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి, విజయలక్ష్మి భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్ లో మెరిసిన ఆణిముత్యాలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాలలో తమ సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ శరత్ బాబు తెలిపారు ఈ మేరకుమంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో చొప్పదండి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మడిపల్లి సాయికిరణ్ మరియు తమ్ముడి విష్ణువర్ధన్ జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్లో ఎన్ టి ఏస్కోర్ 79. 8117055 మరియు 62.6960 స్కోర్ ను సాధించారు అని కళాశాల ప్రిన్సిపల్ ఏ శరత్ బాబు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థు లను కళాశాలప్రిన్సిపల్అధ్యాపకులు,విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు

## అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు మండల ప్రజలందరికీ ఉండాలి..

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు.

**ఏటూరునాగారం రూరల్ ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :** మండలం లోని ఓడవాడ అభయాంజనేయ స్వామి హనుమాన్ గుడి మూడు సంవత్స రాలు పూర్తి చేసుకుని ఆంజనేయస్వామి వారోత్స వాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై పూజలో పాల్గొని ప్రజలు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో వ్యాపార వృద్ధిలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హోమం పూజలలో పాల్గొనడం జరిగింది. ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి ఎల్లవేళలా కృషి చేయడానికి మా వంతు సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్స వడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, శివాలయం గుడి చైర్మన్ మడుగురి ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఉప సర్పంచ్ కార్ల అరుణ, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట్కూరి రాధిక, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కొండకోర్ల పోశాలు, కర్నె సత్యం, దొంగిరి మధు, చెల వినయ్, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, కుక్కల రాములు, చేన్నం ఎల్లయ్య, కార్ల తరుణ్, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :** మండలంలోని ఇటీవల మరణించిన మాజీ కో ఆప్షన్ ఖలీల్, బట్ట రాములు కుటుంబాలను పరామర్శించి, వారి కుమారుడు సంజయ్, స్వామి, భార్య లక్ష్మి, అనారోగ్యంతో బాధపడుతున్న హైమద్ పాషా ను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల మహమ్మద్ అబ్దుల్ హదిర్ మృతి చెందగా వారి కుమారులు షబ్బీర్, జమీర్ లను, బోయిని నర్సయ్య మరణించగా వారి భార్య లక్ష్మి ని పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని కోరడం జరిగింది. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాజా పాషా, కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, వలీబాబా, గండె పెల్లి నరసయ్య, కుమ్మరి చంద్రబాబు, దన్నపనేని కిరణ్, జాడి భోజారావు, ఆనంద్, ఖలీల్, చిప్ప నాగరాజు, శ్రీరాములు, వావిలాల పోషాలు, ముత్తయ్య, సప్పిడి రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు

**మర్రిగూడ,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలంలోని నామాపురం గ్రామంలో లీప్స్,గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి ,విత్తన చట్టాలు,వ్యవసాయ చట్టాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భూ భూరతి రూపశిల్పి, వ్యవసాయ చట్టాల నిపుణులు,సునీల్ ప్రస్తుత వ్యవసాయ ,భూ భారతి చట్టం రూపకల్పన సభ్యులు పాల్గొని మాట్లాడుతూ భూమి హక్కులు,వాటి అమలుపై గత 24 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తూ వచ్చామన్నారు. ధరణి చట్టంతో సంపన్నులకే అనేక లాభాలు జరిగాయని పేదలు భూమిపై హక్కును కోల్పోయారని ఆవేధన వ్యక్తం చేశారు.భూ భారతి చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేశామని,చట్టం అమలుకు ఆర్డీవో,తహసీల్దార్‌కు ప్రత్యేక అధికారాలు ఉన్నాయన్నారు.ఈ చట్టంద్వారా సాద బైనామీలు ,వాటి అమలు వేగవంతం అవుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా భూ చట్టాలు,విత్తన చట్టాలపై అవగాహన కల్పించడంకోసం నల్లగొండ జిల్లా లీప్స్,గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినభూ భారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, చట్టాలను అమలు చేసుకునేవిదంగా చైతన్యం కావాలన్నారు.ఈ చట్టం



పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు భూమి సునీల్,తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ దేశాయ్ ,హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవన్‌కుమార్, గ్రాస్ అధ్యక్షులు,ఫ్లోరోసిస్ విముక్త పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్,మాజి సర్పంచ్ కంచుకట్ల సంపత్,మహేశ్వరం సతీష్,పడగాల లింగయ్య,గొట్టిముక్కుల ప్రకాష్, రామకృష్ణ, కంచుకట్ల యాదయ్య,జాజుల యాదయ్య,ఈద శేఖర్,సురిగి వెంకటేష్, భీమనపల్లి రాములు,మాజి ఉప సర్పంచ్ దేవనపల్లి ధర్మయ్య,నడ్డి లచ్చయ్య, జనగాం యాదయ్య, హైదరాబాద్ జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

...సిఐ నవీన్‌కుమార్



**చింతపల్లి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సిఐ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల వీటినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణి కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాంపల్లి సిఐ నవీన్‌కుమార్ హాజరై విద్యార్తులకు లాస్ట్ రివిజన్ బుక్ అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి,వాటిని సాకారం చేసుకోవాలంటే కష్టపడి ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. మనం గమ్యం చేరాలంటే మనకున్న ఆయుధం చదువని,అందుకోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ప్రభుత్వ పాఠశాలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం సంతోషకరమైన విషయం అన్నారు.విద్యార్థులు ఏకాగ్రతతో ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు.ఆన్‌లైన్ గేమ్‌లకు ,ఇతర విష సంస్కృతికి దూరంగా ఉంటూ తల్లిదండ్రుల శ్రమను వృధా పోకుండా పాఠశాలకు,గ్రామానికి,విద్యను బోధంచేగురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చేవిదంగా జీవితాలను ములుచుకోవాలని ఆయన విద్యార్థు లకు సూచించారు.నేటి సమాజంలో చాలామంది చెడుకు తొందరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకొందని,వాటన్నింటిని నియంత్రించా లంటే విద్యార్థిదశ నుండే మనం మారుతూ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల మాజి ఎంపిపి భవాని పవన్‌కుమార్,పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రీ పంపిణి

**చండూరు,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ చండూరు సేవావారి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట 320ఈ రీజియన్ 4ఆర్‌సి గుడుపూరి వెంకటేశ్వరరావు సహకారంతో జెడ్పీ హెచ్ఎస్ చండూరులో బుధవారం100మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, డిక్షనరీ స్కేలు పంపిణి చేశారు.అదేవిదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారిగడ్డ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పిఎంజెఎఫ్ లయన్ మదన్ మోహన్‌రేపాల బహుకరించారు.ఈ సందర్భంగా మదన్‌మోహన్ రేపాల చేత యువత సాధికారత అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది గుడుపూరి వెంకటేశ్వరరావు, మదన్‌మోహన్ రేపాలను అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య




అతిథిగా ఆర్సి రీజియన్ చైర్‌పర్సన్ గడ్డం ప్రదీప్ కుమార్,లైన్‌క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ చండూరు సేవ సంగు జానయ్య హాజరయ్యారు.కార్యక్రమంలో కార్యదర్శి లతీఫ్‌పాషా,ట్రెజరర్ వెంకట్‌రెడ్డి,లవకుమార్, నాగరాజు, నెల్లూరి శ్రీనివాస్, జగదీష్,లయన్ పెద్దలు,పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్‌లు వాసంతి, రామలింగం, ఉపాధ్యాయులు మద్దోజు సుధీర్‌బాబు,బొమ్మరబోయిన చందు,తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడికి ముందు జాగ్రత్తలుగా చర్యలు

**మర్రిగూడ,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:** భగీరథ నీటిని పొదుపుగా వాడుకుంటూ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం శివన్నగూడ గ్రామంలో సమస్యలపై ప్రతి ఒక్కరితో చర్చించారు.నర్సి రెడ్డిగూడెం ,శివన్నగూడెం గ్రామంలో తాగునీటి సమస్యపై స్పెషల్ డ్రైవ్ చేశారు.అదేవిదంగా నీటిని వృధా చేయకుండా సరిపోయిన తరువాత కొళాయిని కట్టివేయాలని ప్రజలకు, విజియో దారులకు సూచించారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్యలు ఉన్నట్లయితే స్థానిక పంచాయతీ కార్యదర్శికిగానీ,సంబందిత అధికారులకు తక్షణం తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ఉన్నారు.



# మున్నూరుకాపు సంఘం నాయకుల అరెస్టు

**చండూరు,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైద్రాబాద్‌లో నిర్వహించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న బిఆర్ఎస్ యువజన రాష్ట్ర కార్యదర్శి శిరంశెట్టి శ్రీధర్‌బాబు ,సంగు జానయ్యలను బుధవారం చండూరు పోలీసులు అరెస్టు చేశారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మున్నూరుకాపులను తక్కువ సంఖ్యలో చూపించినందుకు రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్నవారిని అరెస్టు చేయడం ఖడిస్తున్నామన్నారు.

# మద్యపానం నిషేధానికి ప్రతిఒక్కరు సహకరించాలి

### ఏపూర్ లో మద్యపాన నిషేధానికి గ్రామ మహిళలు తీర్మానం

### బెల్టు దుకాణాలు ఎత్తివేయాలని గ్రామపంచాయతీ ఎదుట నిరసన





**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మద్యంతో జరిగే అనర్థాలను గుర్తించిన మహిళలు తమ గ్రామంలో అమ్మొద్దంటూ ఆందోళన బాట పట్టారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో మద్యం నిషేధించాలని మహిళలు తీర్మానించుకున్నారు. ఆగ్రామానికి చెందిన మహిళలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో మద్యపానం నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఆగ్రామంలో ఉండే మద్యం బెల్టు దుకాణాలు వెంటనే ఎత్తివేయాలని నిర్వాహకులను హెచ్చరించారు. గ్రామంలో పాటలు పాడుతూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబాఆర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ దుకాణాల ఉన్నాయన్నారు. దీంతో యువత మద్యానికి బానిసలై అనారోగ్యం బారినపడటం, కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంతో పాటు ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించిన పలువురు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందడంతో కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. తమ గ్రామంలో ఎవరైనా తీర్మానాన్ని అతిక్రమించి మద్యం అమ్మితే రూ. లక్ష, సేవిస్తే రూ. 20వేలు జరిమానా విధించాలని, ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన, తాగిన వారి సమాచారం తెలిపిన వారికి రూ. 10వేలు బహుమానంగా ఇవ్వాలని మహిళలు, గ్రామస్తులు నిర్ణయించినట్లు వెల్లడించారు. నిషేధిత గుట్కా, సిగరెట్లు అమ్మిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మద్యం అమ్మిన వారి కుటుంబాలకు పెన్షన్లు, రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ పథకాలు అందకుండా చేయాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ గోవిందరాజుల స్వామి కళ్యాణం

### భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

*చందుర్తి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ గోవిందరాజుల స్వామి వారి కల్యాణాన్ని బుధవారం వైభవంగా, ఘనంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి రోజున స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఆలయంలోని మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు, స్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగించి పూజలు చేశారు, స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు, ఆలయ నిర్మాణదాత, శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవిందరావుశోభలత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు, కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు, గోవిందరాజుల స్వామి ఆశీస్సులు మండల ప్రజలందరిపై ఉండాలన్నారు, అలాగే బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి,మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులు గోవింద నామ స్మరణాలు చేస్తూ భక్తి పారవశ్యం లో మునిగిపోయారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి లింగంపల్లి కరుణాకర్, నాయకులు ఏగోల పు శ్రీనివాస్, నాగరాజు గౌడ్, బొల్లిపెల్లి నాగయ్య, చిరంజీవి, రామిని సాయి, సురేందర్ రావు, అమరేందర్ రెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, నాగిరెడ్డి, ఎగోలపు అంజయ్య తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ,అంజయ్య ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గోవిందరాజుల స్వామి వారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు..

*చందుర్తి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



చందుర్తి మండలం సనుగు లగ్రామ శివారులో ప్రహల్లాద పర్వతంపై వెలసిన శ్రీ గోవిందరాజు స్వామిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సతీసమేతంగా బుధవారం రాత్రి దర్శించు కున్నారు. మాఘ పౌర్ణమి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ గోవిందరాజుల స్వామి కల్యాణం వైభవంగా జరుగగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు స్వామి వారిని రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఆనంతరం ఆలయ నిర్మాణదాత దంపతులు ఉప్పుగంటి శోభల తగోవిందరావులు ఎస్పీ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామి



వారి ప్రసాదాన్ని అందజేశారు. వీరి వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, చందుర్తి ఎస్సై అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

# కెసిఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు

### కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు అవస్థలు పడుతున్నారు
### రూరల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్మె



**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. వేములవాడ



రూరల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం చెక్కపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారుఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పదేండ్ల పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, గడిచిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు ఇచ్చే రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిఆర్ఎస్ బలాన్ని బలగాన్ని చూపించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోస్కుల రవి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హనుమాన్లు, తాజా మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గండి వెంకటేశ్వర స్వామి వారి జాతర



*చందుర్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త )*

రుద్రంగి మండలాల సరిహద్దులో గల శ్రీ గండి వెంకటేశ్వర స్వామి వారి జాతర బుధవారం ఘనంగా జరిగింది, జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మి నరసింహారావు పాల్గొని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి, అనంతరం స్వామివారి సన్నిధానంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకలతిరుపతి, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత నాయకులు మనోహర్, ఇప్ప మహేష్, కొమురె శంకర్, గంగ మహేష్, మాడిశెట్టి ఆనందం,మడిశెట్టి అభిలాష్, కేసిరెడ్డి నర్సిరెడ్డి, తర్రె లింగం, పూదరి మైపాల్ రెడ్డి, సనుగుల సింగిల్విండో చైర్మన్ జలగం కిషన్ రావు,మాజీ ఎంపీపీ గంగం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నల్ మార్కుల పరిశీలన

*చందుర్తి,ఫిబ్రవరి 12: ప్రభాతవార్త*



చందుర్తి మండలంలో మల్యాల,లింగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల అంతర్గత ఇంటర్నల్ మూల్యాంకనాన్ని బుధవారం ఉపాధ్యాయ బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం విద్యార్థుల రికార్డులు, నోటుబుక్స్ లను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించుటకు విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహాలు,మెలుకువలను సూచించారు.ఇక్కడ ప్రధానోపాధ్యాయులు జితేందర్ రావు,శరత్ చందర్, ఉమారాణి,సభ్యులు మెట్ట మహేష్,ఈగ శ్రీనివాస్ సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఎన్నారై విరాళం

*చందుర్తి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



చందుర్తి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై మోతే లచ్చయ్య ఒక లక్ష 116 రూపాయల నగదును గౌడ సంఘ సభ్యులకు బుధవారం మోతే లచ్చయ్య అందజేశారు, ఆలయ నిర్మాణానికి లక్ష 116 రూపాయలు అందజేసిన ఎన్నారై మోతే లచ్చయ్యను సంఘ సభ్యులు సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఎన్నారై మోతే బాబు,నాయకులు కత్తి తిరుపతి, గంగాధర్, పులి నారాయణ, మగ్రి కృష్ణ,మార్త గంగాధర్, చిలుక భూమేష్, సిరికొండ మల్లయ్య, లింగయ్య, ఈశ్వర్, తిరుపతి, సురేష్, మట్కం తిరుపతి, మ్నట్క దేవయ్య, పిట్టల బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే యాదవ సంఘం సభ్యులు ఆలయ నిర్మాణానికి 50,000 అందజేశారు.

# కమనీయం.. కడు రమణీయం.. శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం..

## గోవింద నామస్మరణతో మారుమ్రోగిన.. సింగాపూరం..







జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

మాఘమాస పుణ్యకాలం కావడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో నిత్యం దేవాలయాలలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం.. శివపార్వతుల కళ్యాణం, లక్ష్మి నర్సింహాస్వామి కళ్యాణ మహోత్సవాలు గ్రామాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. నిన్న, మొన్నటి వరకు జమ్మికుంట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, వీణవంక మండలం మామిడాలపల్లి ఆలయంలో, కొత్తగట్టులో శ్రీమత్సగిరీం ద్ర స్వామి కళ్యాణ మహోత్సవం, జమ్మికుంటలో శ్రీ విశ్వేశ్వర (శివాలయం)లో శివపార్వతుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో అంబరాన్నంటే సంబరాలతో భక్తులు జరుపుకున్నారు. గత మూడు రోజులుగా హుజురాబాద్ మండలం సింగాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే మాఘశుద్ధ బుధవారం పౌర్ణమి పర్వదినం కావడంతో ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవి అంత పీటలపై శ్రీ పద్మాగోదా సమేత వెంకటేశ్వరుని కళ్యాణం.. కమనీయం, కడురమణీయంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శాస్త్రోక్తతంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఒడితల (కెప్టెన్) లక్ష్మికాంతరావు దంపతులు, మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్‌కుమార్ దంపతులు, ఒడితల ఇంద్రనీల్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ దంపతులు, ఆయన తల్లిదండ్రులు ఒడితల శ్రీనివాసరావు, పద్మశ్రీలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. అంతకుముందు పుర్ణాహుతి కార్యక్రమం వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. చుట్టు వందలాది గ్రామాల నుండి ఆశేశంగా తరలివచ్చిన వెంకటేశ్వరస్వామి భక్తులు గోవింద నామస్మరణల మధ్య స్వామి వారిని గరుడ వాహానంపై ఊరేగింపుగా తీసుకువచ్చారు. వేదికపై శ్రీ పద్మాగోదాసమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను సప్తవర్ణాల పుష్పాలతో సర్వంగా సుందరంగా ఆలంకరించిన పెళ్లి మంటపంపై స్వామి వార్లను ప్రతిష్టించారు. రెండు గంటల పాటు వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివాహ ఘట్టాలను కణ్యాదాన ఫలితాన్ని, పుణ్యాన్ని భక్తులకు వివరిస్తూ, వేద పండితులు ఫణతుల మేఘరాజశర్మ చేసిన వ్యాఖ్యనం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం భక్తులు గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగాణం, సింగాపూరం గ్రామం మారుమ్రోగిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున సకల ఏర్పాట్లు చేసారు. అనంతరం మహాఅన్నదానం, తీర్థప్రసాదాల వితరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితులు మేఘరాజశర్మ, కశ్యప్‌శర్మ, కషోజ్జుల రాజేశ్వర్ శర్మ, ఫణతుల కిరణ్‌శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు రంగనాథచార్యులు, భరత్ చార్యులు, పందిళ్ల విజేందర్ శర్మ, పందిళ్ల చంద్రశేఖర్ శర్మ, సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచులు, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ విడుదల చేయాలని.. విద్యార్థుల వినూత్న నిరసన..



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్ షిప్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తత్సారం చేస్తుందని, పలు కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు బుధవారం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని పోస్టుకార్డులతో వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు అప్పని హరీష్, పట్టణ బిఆర్ఎస్‌వి నాయకులు నరేష్‌లు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ తెలంగాణకు నిండు సభలో ఇంటర్మిడియట్, డిగ్రీ, పిజీ కళాశాలలో విద్యానభ్యసించే ప్రతి పేదింటి విద్యార్థికి స్కాలర్ షిప్ అందజేస్తామని నమ్మబలకి ఓట్లను దండుకున్నారని, పదో తరగతి పూర్తయిన విద్యార్థులకు పదివేల రూపాయలు, ఇంటర్మిడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు 15వేల రూపాయలు, డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు 25వేల రూపాయలు, పిజీ పూర్తి చేసిన విద్యార్థులకు 50వేల రూపాయలు విద్యాజ్యోతి పథకం కింద ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ ఊసే ఎత్తడంలేదని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పేదింటి విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్నికల ముందు ఇచ్చిన స్కాలర్ షిప్ అమలు చేయాలని, లేనియెడల ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాహుల్ గాంధీకి పోస్టుకార్డు పోస్ట్ చేసినట్లు తెలిపారు. విద్యావంతులు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యను వ్యాపారం చేసి నేడు రాజకీయం చేయబోతున్న ఊట్కూరి నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల పేరు ఆల్ఫోర్స్ బ్రాండ్‌గా చేసుకుని, ఊట్కూరి నరేందర్ రెడ్డి అని కాకుండా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి అని ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైన నరేందర్ రెడ్డిపై అధికారులు చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల పేర్లు ఎక్కడ వాడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు రాపర్తి అరవింద్, చాతల రంజీత్, ఒట్టే నాగదేవ్, శిరీష, లావణ్య, తేజస్వినిలతో పాటు పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరుగైన సౌకర్యాలతో మహా శివరాత్రి జాతర నిర్వహిస్తాం

### - జాతర పనులను పరిశీలించిన ఆలయ ఈవో వినోద్ రెడ్డి



వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 26వ తేదీన జరిగే మహాశివరాత్రి జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలతో జాతర నిర్వహిస్తామని ఆలయ ఈవో వినోద్ రెడ్డి అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఆలయ సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మూడు రోజులు జరిగే జాతరను వైభవంగా నిర్వహిస్తామని, భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ ఏఈ రాజేష్, డిఈ రఘునందన్, ఏఈలు రామకృష్ణ, లక్ష్మణ రావు, శ్రావణ్, పర్యవేక్షకులు నర్సయ్య, సంజీవ రావు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

## దేశం బిజెపి వైపు చూస్తోంది

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించండి





వేములవాడ, ప్రభాతవార్త.

శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చాకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ ఓట్లను అడగాలని నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. బుధవారం వేములవాడలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణతో కలిసి కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో 12లక్షల 75వేల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందని, దీంతో చిన్న ఉద్యోగులకు సైతం ఎంతో వెసులుబాటు లభించిందని అన్నారు. గత 60 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ యువకులను మోసం చేసిందని, ఇదే క్రమంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. ఒక్కొక్కరికి 56వేలు అకౌంట్‌లో వేసిన తర్వాత ఓట్లు అడగాలని, 2లక్షల ఉద్యోగాలు కల్పించిన తర్వాతనే ఓట్లు అడగాలని, విద్యార్థులకు సంబంధించిన 7500 కోట్లు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇప్పించిన తర్వాతనే కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లు అడగాలని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేస్తేనే కాలేజీలు నడుస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలలో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వారికి కనీస వసతులు కూడా లేవని ఆరోపించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కలిసి కట్టుగా కృషి చేసి విజయం సాధించాలని క్యాకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, నాయకులు మార్త సత్తయ్య, గోపు బాలరాజు తదితరులున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కదిరే శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మహాకుంభ మేళాకు వెళ్లి కాశీలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మృతి చెందగా, బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఆయన వెంట వెంకటరావుపేట మంతెన సంతోష్, మంతెన మల్లేశం, డాక్టర్ మల్లేశం తదితరులున్నారు.

# అభివృద్ధి పనుల పై నాయకులతో చర్చ

**రోడ్డు సౌకర్యా కోసం పరిశీలన చేసిన.**

**ఎమ్మెల్యే విజయరమణ రావు**

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల పర్యవేక్షణ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెలలో బుధవారం ఎమ్మెల్యే పర్యటనలు భాగంగా పద్మశాలి కుల సంఘం భవనం మరమ్మతులు, చేనేత మగ్గాల ఏర్పాటు కోసం కమ్యూనిటీ హాల్ ను సందర్శించి తారకరామ కాలనీ నుండి డీ86 ప్రధాన కెనాల్ వరకు గ్రావెల్ రోడ్డు పనులను పరిరక్షించినారు అదే విధంగా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నుండి అబ్బిడిపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షించి రోడ్డు డైవర్షన్ కోసం స్థానికులతో చర్చించి పనులు త్వరతగతిన పనులు చేయాలని సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే



విజయరమణ రావు కు ఓదెల మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానికులు ఎమ్మెల్యేకు వివరించగా దశలవారీగా ఓదెల గ్రామాన్ని అభివృద్ధి దశలో పనిచేస్తానని తాను శక్తివంతం లేకుండా కృషి చేస్తానని, ఓదెల చుట్టుపక్కల సైతం రోడ్లను ఏర్పాటు చేయుటకు పరిశీలన సాగిస్తున్నట్లు పథకం ప్రకారంగా అభివృద్ధి చేయుటకు అందరూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ లు బోడకుంట చిన్న స్వామి, చొప్పరి సారమ్మ రాజయ్య, రెడ్డి రజినీకాంత్, చింతం కుమారస్వామి, తీర్థాల వీరన్న, వంగ రాయమల్లు, నాగపురి రవి,పిట్టల నర్సింగం, బోడగుంట నందన్న,కానుగంటి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సూచించారు. బుధవారం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని పార్టీ ఆఫీసులో బోయినిపల్లి మండల బిఆర్ఎస్ నాయకుల కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అవకాశం రాలేదని ఎవ్వరూ



బాధపడొద్దని, ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికలు ఉన్నందున అవకాశాలు ఖచ్చితంగా వస్తాయన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా బాధపడే రోజు వచ్చింది కాబట్టి మనం ఉద్యమంగా పోరాడాలని సూచించారు. కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజల్లో ఎండగట్టి, రైతుభరోసా ఇవ్వకుండా, అవ్వ, తాతలకు 4000 పెన్షన్, తులం బంగారం, 2500 మహిళా పెన్సన్, జాబ్ క్యాలెండర్, రుణమాఫీ లాంటి పథకాలు అమలు కాలేదని ప్రజలకు బలంగా వినిపించాలని తెలిపారు. అలాగే కేసిఆర్ ప్రభుత్వంలో చొప్పదండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు కూడా తమరి గ్రామాల్లో బలంగా వినిపించాలని, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని, అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తల అభిప్రాయ సేకరణను బలంగా పరిణగలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో బోయినిపల్లి, నర్సింగాపూర్ రెవెన్యూ గ్రామాలలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో జరుగుతునటువంటి డిజిటల్ క్రాప్ సర్వే ని మండల వ్యవసాయ అధికారి కె. ప్రణిత, ఏఈవో లు శ్రీదేవి, రవళి రైతులతో కలిసి పరిశీలించారు. మండలంలో ఈ డిజిటల్ క్రాప్ సర్వే కి బోయినిపల్లి, నర్సింగాపూర్, విలసాగర్, స్థంభంపల్లి గ్రామాలు ఎంపిక కావడం జరిగింది. ఇప్పటి వరకు 2575 ఎకరాల లో పంట నమోదు ఫోటోలతో సహా నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పంటలను పరిశీలిస్తూ రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి లో అగ్గి తెగులు సోకుటకు అనుకూలంగా ఉన్నందున తెగులు గమనించినట్లయితే నివారణకు ట్రై సైక్లాజోల్ 0.6 గ్రా లేదా ఐసో ప్రోథైయోలిన్ 0.5 ఎంఎల్ లేదా కాసుగమైసిన్ 2.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. తెగులు సోకిన పంటలకు యూరియా ని వేయకూడదని, సల్ఫైడ్



దుష్ప్రభావం అనగా వరి పిలకలు ఎండిపోయినట్లు, వేరు నల్లగా మారిపోతే, వరి పంటలో మొక్క వేర్లకు గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేసి సన్న నెర్రలు వచ్చేవరకు ఆరబెట్టి మళ్ళీ నీరు ఇవ్వాలని సూచించారు. వరిలో జింక్ ధాతు లోపం ఎక్కువగా కనిపిస్తుందని, నివారణకు 2 గ్రా జింక్ సల్ఫేట్ మందును లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని, అవసరం మేర యూరియా ని వాడండని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి దాదాపు 46 కేజీ ల నత్రజని అవసరం, నత్రజనిని అధికంగా యూరియా రూపంలో అందిస్తాము కాబట్టి 2 బస్తాల యూరియా అవసరం పడుతుందని అన్నారు. పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి వరకు ఉంటుంది కాబట్టి దీనిని 3 లేక 4 దఫాలుగా వాడాలని, నాట్లు వేసేప్పుడు, పిలక దశలో, చిరుపొట్ట దశలో నీరు తీసివేసి బురద పదును మీద చల్లి 2448 గంటల తర్వాత నీరు పెట్టాలని అన్నారు. విచక్షణ రహితంగా యూరియా వాడితే చీడ పీడలు సులభంగా చేరతాయని, పైరు ఎక్కువగా పెరిగి పడిపోతుందని సూచించారు.

# సిఎంపిఎఫ్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిఎంపిఎఫ్ రామగుండం రీజనల్ కమిషనర్ శ్రీ హరి పచౌరీ ఏరియా అధికారులతో సిఎంపిఎఫ్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కొత్తగూడెంలోని కార్పొరేట్ ఆఫీస్ ద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి మెంబర్ మాస్టర్ డేటాను సమర్పించారు. సి కేర్‌లోని సబ్ స్క్రైబర్‌ల డేటాను సవరించడం, కాంట్రాక్ట్ కార్మికుల కవరేజీ, పిఎస్ 5 యొక్క సకాలంలో డిపాజిట్, తప్పనిసరి రాబడి, రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సాఫ్ట్ కాపీలో, హార్డ్ కాపీలో వివి యొక్క సకాలంలో సమర్పించడం, సవరించిన పెన్షన్ క్లెయిమ్ సెటిల్మెంట్, సి కేర్స్ పోర్టల్‌లో ఎస్‌ఒపి ప్రకారం అడ్వాన్స్ క్లెయిమ్‌ల సమర్పణ తదితర విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏరియాలో ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపైన సిఎంపిఎఫ్ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏరియా అధికారులు సిఎంపిఎఫ్ రామగుండం రీజనల్ కమిషనర్ శ్రీ హరి పచౌరీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎంలు ఎస్.అనిల్ కుమార్, వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు, సంక్షేమాధికారులు, సిఎంపిఎఫ్ కో ఆర్డినేషన్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలి

**అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.




స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ గత నాలుగు నెలల కాలంలో మహిళలను, అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన ఈవ్ టీజర్స్, వేధింపులకు గురి చేస్తూ షీ టీమ్స్‌కు ప్రత్యక్షంగా పట్టుబడిన ఈవ్ టీజర్స్ మొత్తం 29 మందికి కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా భద్రతా విభాగం (ఉమెన్ సేఫ్టీ వింగ్) హైదరాబాద్‌కు చెందిన నిపుణులచే నిర్వహించిన జూమ్ మీటింగ్ ద్వారా ఆన్లైన్‌లో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో మహిళలను ఎలా గౌరవించాలి, వారి పట్ల ప్రవర్తించాల్సిన తీరు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం ఎలాంటి శిక్షలకు గురి అవుతారు, సమాజంలో మహిళలను గౌరవిస్తూ బాధ్యత గల పౌరునిగా ఎలా జీవించాలి తదితర విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు మాట్లాడుతూ ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. మహిళలను ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి షీ టీమ్ ఎస్ఐ ఎం.లావణ్య, షీ టీమ్ మంచిర్యాల, పెద్దపల్లి జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ Iలో క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎన్‌సి, ఎ, బి, ఓల్డ్ బి, సి టైప్ క్వార్టర్‌లకు సంబంధించి ఈ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్‌లో మొత్తం 30 క్వార్టర్‌లకు గాను 30 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్వార్టర్‌లను అర్హత పదవిని కేటాయించారు. క్వార్టర్ కౌన్సిలింగ్‌ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూజిఎం గోపాల్ సింగ్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.